Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 195 విశాఖపట్నం, 16 మే 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అమరావతి కేసు - సుప్రీంలో ఏపీ ప్రభుత్వానికి రిలీఫ్..!





సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ దొరికింది. అమరావతిలో పేదలకు ఇంటి స్థలాల కేటాయింపు వ్యవహారం కొంత కాలంగా న్యాయపరమైన వివాదంగా మారింది. ఆర్ 5 జోన్ ఏర్పాటు పైన స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసారు. హైకోర్టులో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో, రెండు జిల్లాలకు చెందిన పేదలకు ఇంటి స్థలాల పంపిణీకి రంగం సిద్ధం అయింది. హైకోర్టు తీర్పు పైన రైతులు సుప్రీంని ఆశ్రయించారు. స్టే ఇవ్వాలని కోరగా న్యాయస్థానం తిరస్కరించింది.

ఏపీ ప్రభుత్వ నిర్ణయంతో: అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేసులో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లటానికి మార్గం సుగమం అయింది. ఆర్ -5 జోన్ కేసులో హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసు కూడా ప్రస్తుతం రాజధాని కేసు విచారణ చేస్తున్న బెంచ్ కు ఈ కేసును బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సీజే వద్ద ఆదేశాలు తీసుకోవాలని ఈ కేసు విచారించిన జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ కేసులో సుప్రీంలో ఏపీ ప్రభుత్వం తరపున వాదించిన సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించగా. ప్రముఖ న్యాయవాదులు హరీష్ సాల్వే ముకుల్ రోహిత్గీ అమరావతి రైతుల తరపున వాదించారు.

పేదలకు ఇంటి స్థలాలు: అమరావతిలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 50 వేల మందికి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీని పైన ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. అక్కడ ఏపీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో, ఈ నెల 18న ముఖ్యమంత్రి జగన్ అమరావతిలో పేదలకు ఇంటి స్థలాల పంపిణీకి ముహూర్తంగా నిర్ణయించారు. ఇదే సమయంలో హైకోర్టు తీర్పు పైన అమరావతి రైతులు సుప్రీంను ఆశ్రయించారు. ఆర్ -5 జోన్‌లో వేరే ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుపై హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించాలని, రాష్ట్ర ప్రభుత్వ జీవోలను రద్దు చేయాలని సుప్రీంను రైతులు కోరారు.అమరావతి మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవోలు తీసుకొచ్చిందని రైతులు సుప్రీం కోర్టుకు తెలిపారు.

రాజధాని కేసుతో కలిపి : విచారణ సమయంలో ఆర్- 5 జోన్‌పై తదుపరి విచారణ వరకూ స్టే ఇవ్వాలని రైతుల తరపు న్యాయవాది హరీశ్ సాల్వే సుప్రీంను కోరగా... ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాదులు అడ్డుపడ్డారు. అమరావతి పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందునే హైకోర్టు ఆర్- 5 జోన్ పైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాది నిరంజన్‌రెడ్డి ఉన్నతన్యాస్థానం దృష్టికి తీసుకొచ్చారు. దీని పైన స్పందించిన న్యాయస్థానం హైకోర్టు తీర్పు పైన స్టే ఇచ్చేందుకు నిరాకరిచింది. అమరావతి కేసుతో పాటు ఆర్-5 జోన్ కేసును కలిపి వినాలని సుప్రీం ధర్మాసనం నిర్ణయించింది.

## మరోసారి అవినాష్‌రెడ్డికి సీబిఐ నోటీసులు



హైదరాబాద్: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డికి సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. మంగళవారం 11 గంటలకు హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయానికి విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ మేరకు వాట్సాప్ ద్వారా సీబీఐ అధికారులు నోటీసులు అందజేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న అవినాష్‌రెడ్డి.. సోమవారం సాయంత్రం పులివెందులకు వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ.. ఎలాగైనా మంగళవారం విచారణకు హాజరుకావాలని సీబీఐ స్పష్టం చేసింది. ఈ కేసులో అవినాష్‌రెడ్డిని ఇప్పటికే విచారించిన సీబీఐ.. దాదాపు 15 రోజుల తర్వాత మళ్లీ నోటీసులు జారీ చేయడం ఉత్కంఠ రేపుతోంది. అవినాష్ నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకే నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది.

మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్‌కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సీబీఐ కోర్టు తిరస్కరించింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఉదయ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. అతడికి బెయిల్ ఇస్తే.. దర్యాప్తును ప్రభావితం చేస్తారంటూ సీబీఐ తరపు న్యాయవాది చేసిన వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఉదయ్‌కుమార్ బెయిల్‌పై బయటకి వస్తే.. సాక్షులను బెదిరించే అవకాశాలు కూడా ఉన్నాయని సీబీఐ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉందని, పలువురి నుంచి ఇంకా వివరాలు సేకరించాల్సి ఉందని చెప్పారు. వివేకా హత్య సంగతి బయటి

(మిగతా 2లో)

## టీడీపీతో పొత్తు తేలేది ఢిల్లీలలోనే: సోము వీర్రాజు



ఏపీలో బీజేపీతో పొత్తులో ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీని కూడా కలుపుకోవాలంటూ తమ భాగస్వామిపై ఒత్తిడి పెంచుతున్నారు. దీనిపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని బీజేపీని కోరుతున్నారు. దీంతో టీడీపీని కలుపుకోవాలా వద్దా అనే దానిపై నిర్ణయాన్ని ఏపీ బీజేపీ తీసుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో అధిష్టానానికి ప్రతిపాదనలు పంపి వదిలేసింది. ఇప్పటికే పవన్ తో టచ్ లో ఉన్న అధిష్టానం పెద్దలు దీనిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో టీడీపీతో బీజేపీ పొత్తుకు సంబంధించి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఇవాళ స్పందించారు. టీడీపీతో పొత్తుకు సంబంధించి పవన్ కళ్యాణ్ దగ్గరి నుంచి ప్రతిపాదన వచ్చినట్లు సోము తెలిపారు. దీన్ని బీజేపీ అధిష్టానానికి పంపినట్లు ఆయన వెల్లడించారు. దీనిపై అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. దీంతో బీజేపీ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది.

మరోవైపు టీడీపీతో పొత్తుకు బీజేపీ కలిసి రాకపోతే ఆ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారన్న సంకేతాల నేపథ్యంలో సోము వీర్రాజుతో పాటు కాషాయ నేతల స్పందన కీలకంగా మారింది. నిన్న కూడా బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కూడా దాదాపు ఇదే సంకేతం

(మిగతా 2లో)

## విశాఖలో "ట్రిపుల్ ఆర్" రీసైకిల్, రెడ్యూస్, రీయూజ్

### సెంటర్‌ను ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో రీసైకిల్, రెడ్యూస్, రీయూజ్(ట్రిపుల్ ఆర్) సెంటర్‌ను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో కలిసి ప్రారంభించారు. టౌన్ కొత్త రోడ్డులో ఉన్న సీవేజ్ ఫారంలో ప్రారంభించిన ఈ ట్రిపుల్ ఆర్ సెంటర్ అందరికీ ఉపయోగపడుతుందని మేయర్ సోమవారం తెలిపారు. తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్ధి చేసిన తరువాత వినియోగం(ట్రిపుల్ ఆర్) అంటూ స్థానికులకు ఆ సెంటర్ ఉపయోగాన్ని విడమర్చి చెప్పారు. అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని, వ్యర్థాల నిర్వాహణకు, స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని మేయర్ పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యర్థాల తొలగింపునకు ఈ సెంటర్ ప్రత్యామ్నాయం కావాలన్నారు. ముడి పదార్థాల వినియోగాన్ని తగ్గిస్తుందని, వ్యర్థాల ఉత్పత్తిని, ఆర్థిక వ్యవస్థకు దారి మళ్లించడం ద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుందని మేయర్ అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, టైర్లు, దుస్తులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ ట్రిపుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ చేయవచ్చన్నారు. అంతేకాకుండా పర్యావరణ నిర్వహణ, నియంత్రణ కోసం కూడా ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కట్టమూరి సతీష్ మాట్లాడుతూ ఈ సెంటర్‌ను పర్యావరణ నిర్వహణ, నియంత్రణ కోసం ఉపయోగించుకోవాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మిషనరీ యంత్రం పనితీరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ సాధిక్, విల్లూరి భాస్కరరావు, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందుల నియంత్రణకై కమిషనర్ ఆదేశాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో పందులను నియంత్రించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్, 95వ వార్డు పరిధిలోని సుజాత నగర్, మహంత్ స్కూలు డౌన్, పాపయ్యరాజు పాలెం తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో పందులు అధికంగా ఉన్నాయని వాటిని నియంత్రించాలని, పారిశుధ్యం సరిగా జరగడంలేదని, వార్డులో చాలా చోట్ల పిచ్చి మొక్కలు దర్శనం ఇస్తున్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. వార్డులో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను పరిశీలించి వాటి పురోగతిని అడిగి తెలుసుకొని, ప్రజలకు ఇబ్బంది లేకుండా భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గోతులను పనులు పూర్తయిన వెంటనే పూడ్చాలని, అలాగునే భవన నిర్మాణ వ్యర్థాలను చాలా చోట్ల ఉన్నాయని, వాటిని తొలగించాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు. అనంతరం విశాఖ బీచ్ రోడ్డులోని విశాలాక్షి నగర్ నుండి ఋషికొండ వరకు పారిశుధ్య పనులను పరిశీలించారు. చాలా చోట్ల వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిని ఆదేశించారు.

## ఫిర్యాదులపై స్పందన ఇంటికి వెళ్లి ఇవ్వండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలక్టర్ కె.యస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటీషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు

(మిగతా 2లో)

## ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తన పంథా మార్చారు. ప్రతి సోమవారం నేరుగా బస్సులో కార్యాలయానికి వెళ్లిపోకుండా ఈసారి మాత్రం ప్రజల్లోనూ తిరిగేందుకు నిర్ణయించుకున్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఆమె ప్రతి సోమవారం వాహనాన్ని వదిలి ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా కార్యాలయానికి వెళ్తున్న సంగతి తెలిసిందే. జీవీఎంసీ సిబ్బంది కూడా వారానికి ఓ రోజు సొంత వాహనాలు వదిలేసి ప్రత్యామ్నాయాల్ని వెదుక్కోవాలని ఆమె కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆమె తన కార్యాలయానికి వెళ్లే సమయంలోనే సోమవారం మరో రెండు కార్యక్రమాలు చేపట్టారు. క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో చిరువ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వాడడాన్ని మేయర్ గమనించారు. వారితో మాట్లాడి ప్లాస్టిక్‌ను నిషేధించామని, హానికరమైన కవర్లు వాడితే చర్యలు తప్పవని చెబుతూనే గుడ్డ, నార సంచుల వాడకాన్ని పెంచాలని కోరారు. అదే విధంగా జీవీఎంసీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ చలివేంద్రం వద్దకు వెళ్లి ఆరా తీశారు. సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 5వరకు కచ్చితంగా ఉండాల్సిందేనని, ఎండ వేడిమి

(మిగతా 2లో)

## తోలు పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రంలో 65 కోట్లు



అమరావతి: రాష్ట్రంలో రూ.65 కోట్లతో లెదర్ పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా లెదర్ పరిశ్రమాభివృద్ధి సంస్థకు చెందిన భూములు, భవనాలన్నింటినీ ఉపయోగంలోకి తీసుకురావడానికి కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ చర్మపరిశ్రమాభివృద్ధి సంస్థ (లిడ్ క్యాప్) కార్యకలాపాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగానే నాగార్జున మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున ఆటోనగర్ గేట్‌లో లిడ్ క్యాప్ కు అత్యంత విలువైన భూమి

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## మరోసారి అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు

ప్రపంచానికి తెలియక ముందే ఉదయ్‌కుమార్‌రెడ్డికి తెలిసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలినట్లు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హత్య తర్వాత వివేకా మృతదేహానికి కుట్లువేసి, రక్తపు వాంతులతో చనిపోయారని నమ్మించడంలో ఉదయ్‌కుమార్‌రెడ్డిదే కీలక పాత్ర అని సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న సీబీఐ కోర్టు.. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

## టీడీపీతో పొత్తు తేలేది ఢిల్లీలలోనే: సోము వీర్రాజు

ఇచ్చారు. టీడీపీతో పొత్తుపై కేంద్రంలో పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు.

దీంతో ఇప్పుడు పవన్ కోరికను బీజేపీ అధిష్టానం మన్నించి గతంలో తమకు శత్రువుగా మారి తాజాగా దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబును తిరిగి ఆదరిస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ పెరుగుతోంది. ఒకవేళ టీడీపీని కూడా కలుపుకునిపోయేందుకు బీజేపీ అధిష్టానం అంగీకరిస్తే అది కచ్చితంగా రాష్ట్రంలో రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపబోతోంది. దీంతో ఏపీలో అధికార వైసీపీ సైతం ఈ పొత్తు రాజకీయాల్ని నిశితంగా గమనిస్తోంది.

## ఫిర్యాదులపై స్పందన ఇంటికి వెళ్లి ఇవ్వండి

ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. అదే విధంగా అర్జీదారుని సమస్య పరిష్కరించిన అనంతరం సంబంధిత సచివాలయ సిబ్బంది వారి ఇంటికి వెళ్లి సదరు ఫొటోను వెబ్ సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 138 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎస్ శ్రీనివాసమూర్తి, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ వర్మ, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు

నుంచి ఉపశమనం కలిగించేలా బాట సారులకు మంచి నీళ్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజల సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమం ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. వెంటనే స్పందనకు హాజరై మళ్లీ విద్యుత్ వాహనంలో ఇంటికి తిరిగెళ్లారు.

## తోలు పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రంలో 65 కోట్లు

ఉందని చెప్పారు. ఇది కాకుండా శ్రీకాకుళం జిల్లాలోని వెన్నెలవలస, పార్వతీపురం జిల్లాలోని అద్దపుశీల, ఏలూరు జిల్లాలోని నూజివీడు, పల్నాడు జిల్లాలోని అడిగొప్పుల, ప్రకాశం జిల్లాలోని యడవల్లి, అనంతపురం జిల్లాలోని రాచపల్లి, రాళ్ల అనంతపురం, కృష్ణా జిల్లాలోని జి.కొండూరు, తిరుపతి జిల్లా కేంద్రాల్లో మొత్తం 133.74 ఎకరాల భూములు ఉన్నాయని తెలిపారు.

ఈ భూముల్లో అత్యధికంగా అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటిలో భవనాలతో పాటుగా శిక్షణలకు ఉపయోగపడే షెడ్లు కూడా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ఈ భూములు, భవనాలన్నింటినీ ఉపయోగంలోకి తెచ్చేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని వివరించారు.

పీఎం అజయ్ పథకం కింద ఇదివరకు మంజూరైన రూ.11.50 కోట్ల నిధులతో కృష్ణా జిల్లాలోని జి.కొండూరు, ప్రకాశం జిల్లాలోని యడవల్లిలలో రెండు పాదరక్షల తయారీ (ఫుట్ వేర్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్స్) కేంద్రాల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని నాగార్జున వెల్లడించారు. దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. విజయవాడ ఆటోనగర్ గేట్ లో ఉన్న భూమిలో చర్మ ఉత్పత్తుల శిక్షణ, విక్రయాలకు అవసరమైన ఒక పెద్ద భవనాన్ని నిర్మించే ప్రతిపాదన ఉందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 9 మినీ లెదర్ పార్క్ లను నిర్మించడానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇదికాకుండా రూ.65 కోట్లతో లిడ్ క్యాప్ లో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నామని, దీనిలో భాగంగానే పాదరక్షల కు సంబంధించిన కామన్ ఫెసిలిటీ సెంటర్ ను రూ.10 కోట్లతోనూ, చర్మపరిశ్రమకు సంబంధించిన శిక్షణల కోసం మరో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను రూ.30 కోట్లతోనూ, కొత్త భవనాల నిర్మాణాలను రూ.15 కోట్లతోనూ, ప్రస్తుతం ఉన్న భవనాల అభివృద్ధిని రూ.10 కోట్లతోనూ చేపట్టనున్నామని మంత్రి వివరించారు.

అలాగే లిడ్ క్యాప్‌ను మరింత బలోపేతం చేయడానికి ఉన్న ఇతర అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రాష్ట్రంలో చర్మపరిశ్రమాభివృద్ధికి, చర్మకారుల సంక్షేమానికి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. లిడ్ క్యాప్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. తాను సూచించిన ప్రతిపాదనలు, కోరిన వివరాలతో వారం రోజుల్లో మరోసారి సమీక్షా సమావేశానికి రావాలని లిడ్ క్యాప్ అధికారులను నాగార్జున ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ శంకర్, జీఎం నల్లమోతు అధికారి, ఫెలో శ్యామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువగళానికి మద్దతుగా టీడీపీ పాదయాత్రలు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం లో పాదయాత్ర కి తరలి వెళ్లిన జీవీఎంసీ 87 వార్డు టీడీపీ నాయకులు నేటి తో 100 రోజులు పూర్తి చేసుకున్న యువ గళనికి మద్దత్తు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులు పాదయాత్రలు చేపట్టారు దీనిలో భాగంగా గాజువాక నియోజక వర్గంలో చేపట్టిన పాదయాత్రకి జీవీఎంసీ 87 వార్డు టీడీపీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనటానికి ర్యాలీ గా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర తో ప్రజ సమస్యలు నేరుగా తెలుస్తున్నాయి అని భవిష్యత్ లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. నిర్విరమం గా 100 రోజులు విజవంతం గా పాదయాత్ర చేసిన లోకేష్ కి ధన్యవాదములు అని అన్నారు. నియోజకవర్గల్లో చేస్తున్న పాదయాత్రతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కి ఉత్సాహం వస్తుందని భవిష్యత్ పై ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ పాలన పై వ్యతిరేకం గా ఉన్న ప్రజలు వైసీపీ కి త్వరలో బుద్ధి చెప్పటం ఖాయమని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, విజయరామరాజు, సిరశపల్లి బాబురావు,కళ్లేపల్లి శ్రీనివాస్, కన్నారావు,అశోక్ వర్మ, పెంటయ్య,డీవీ అప్పారావు,భాగ్య లక్ష్మి, గెద్దాడ అప్పారావు, రాంబాబు,టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేనలతో పొత్తుపై బీజేపీ ఎంపీ జీవీఎల్ క్లారిటీ!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం బీజేపీ కార్యాలయంలో ఎంపి జీవీఎల్ నరసింహారావు మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ, జనసేనలతో పొత్తుపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనతో పొత్తులోనే ఉన్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..

టీడీపీని కలుపుకోవాలనే ప్రతిపాదనను పవన్‌కల్యాణ్‌ను తీసుకు వచ్చారని అదే విషయాన్ని పార్టీ కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. పవన్‌కల్యాణ్ కూడా ఈ విషయంపై మాట్లాడుతున్నారన్నారు. పొత్తులపై తమ అధిష్టానమే అంతిమ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతానికి బీజేపీ, జనసేన మాత్రం కలిసే ఉన్నాయని తెలిపారు. కర్ణాటకలో బీజేపీ ఓటమిపై విశ్లేషణ చేసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు లోక్‌సభ ఎన్నికలపై ఉండవని పేర్కొన్నారు. ఒక రాష్ట్రంలో ఫలితాలు మరొక రాష్ట్రంలో ప్రభావం చూపించవన్నారు. తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ సానుకూల ఫలితాలు ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసి ప్రతిపక్షాలు ఎక్కువ ఆరాటపడితే భంగ పాటు తప్పదన్నారు. విశాఖ అభివృద్ధిలో 90శాతం కేంద్ర ప్రభుత్వ సహాయంతోనే జరుగుతోందని ఆయన అన్నారు.మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ప్రదాన కార్యదర్శి దానేష్ పాల్గొన్నారు.

# ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు ముగింపు

## సృష్టికి మూలం అమ్మ- ఎంపి జీవీఎల్ నరసింహారావు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక హైస్కూల్ రోడ్డు స్ప్రింగ్ డేల్ స్కూలు ఆవరణలో మాతృదినోత్సవ వేడుకలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాటా శ్రీను ఆద్వర్యంలో ఘణంగా జరిగాయి. ముఖ్యఅతిదిగా ఎంపి జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్బంగ జీవీఎల్ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని,అమ్మ లేనిదే జన్నేలేదని అటువంటి అమ్మలందరికీ పాదాబివందనాలని అన్నారు. పలు రంగాలలో విశేష సేవలందించిన డాక్టర్ హేమలత తదితర మాతృమూర్తులకు ఘణంగా సత్కరించారు. నిర్వాహకుల అమ్మ బాస్కర్ అయ్యలనాయుడులను అభినందించారు. కార్యక్రమంలో బీజేపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు గూటూరు శంకరరావు ప్లీడర్ నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఈ.కో. రైల్వే మహిళా సంక్షేమ సంఘంచే యోగా శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): EcoR ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్-వాల్తేర్ అధ్యక్షురాలు పారిజాత సత్పతి సమర్థ మార్గదర్శకత్వంలో వాల్తేర్ రైల్వే స్పోర్ట్స్ అరేనాలో వాల్టెయిర్‌లోని 12 నుండి 18 సంవత్సరాల వయస్సు గల యువత కోసం ఒక వారం రోజుల పాటు ఉదయాన్నే యోగా శిబిరం ఈరోజు (మే 15) ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మే 15 నుండి మే 22 వరకు నిర్వహించబడుతుంది, సమయాలు ఉదయం 6.30 నుండి 7.30 వరకు.

ఈ యోగా శిబిరంలో 135 మందికి పైగా చిన్నారులు పాల్గొని తమ మంచి ఆరోగ్యం మరియు మనస్సు కోసం అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి పారిజాత సత్పతి మాట్లాడుతూ యువత కోసం నిర్వహిస్తున్న ఈ యోగా శిబిరం ప్రతి బిడ్డ తమ గుప్త సామర్థ్యాలను సంతోషంగా వికసించే అవకాశం కల్పిస్తుందన్నారు. ఇది వారు సరైన ఆరోగ్యం మరియు శాంతితో అభివృద్ధి చెందడానికి మరియు జీవించడానికి అనుమతిస్తుంది. మా అద్భుతమైన శిక్షకుల మార్గదర్శకత్వంలో, యోగా యొక్క ప్రయోజనాలను అన్వేషించండి, ఆమె జోడించారు.

పారిజాత సత్పతి ఈ విషయాన్ని బోధించడంలో 11 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉన్న యోగ ప్రవీణ్. నాగ్‌పూర్‌లోని శ్రీ జనార్దన్ స్వామి యోగాభ్యాసి మండల్, యువకులను జీవితంలోని సవాళ్లకు మరియు వారి శరీరం మరియు మనస్సు యొక్క సంపూర్ణ వికాసానికి సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఆసక్తిగల తల్లిదండ్రులందరూ ఈ ఉపయోగకరమైన శిక్షణ మరియు ప్రేరణాత్మక కార్యక్రమంలో తమ వార్డులలో పాల్గొనవచ్చు.

మంగళవారం 16-05-2022
శోభాకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయనం వసంత రుతువు
వైశాఖ మాసం

పంచాంగం

తిథి : బ. ద్వాదశి రా. 11.33
నక్షత్రం : ఉత్తరాభాద్ర ఉ. 08.46 వ.
వర్జ్యం : రా. 08.30 ల 10.00 వ.

## నర్సీపట్నం 9వ వార్డు శాంతి నగర్ లో సీసీ రోడ్ లు ,డ్రైనేజ్ లు నిర్మించాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలో గల 9వ వార్డు శాంతి నగర్‌లో నేటికీ సీ.సీ. రోడ్,డ్రైనేజీలు నిర్మించలేదు అని స్థానికులు వపోతవున్నారు .మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు,చైర్ పర్సన్ కు,స్థానిక కౌన్సిలర్ ల దృష్టికి ఈ విషయమై తెలియజేసిన ఇటువంటి ఫలితము లేదని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యముగా డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడంతో ఎక్కడికక్కడ కాలువలు దుర్గంధ వాసనలు వస్తున్నాయని ,అంతే కాకుండా దోమలు రోజు రోజు కూ అధికమవుతున్నాయి వారు తెలిపారు.ముఖ్యముగా నర్సీపట్నం కు సంబంధించి మెయిన్ స్టేట్ బ్యాంక్ శాంతి నగర్ లో నే ఉండడంతో అనేక మంది వ్యాపారులు ,వినియోగదారులు,లావాదేవీ లు నిమిత్తం వచ్చే వందలాది మంది వస్తుంటారని అలాంటి ప్రదేశములో సీసీ రోడ్ లు ,డ్రైనేజ్ లు లేకపోవడం విచారకరమని ,వర్షం పడితే శాంతి నగర్ లో రోడ్ ఇరు వైపుల డ్రైనేజ్ లు లేకపోవడం తో పొంగి రోడ్ పైకి కాలువలు పారుతయని ఆ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక నివసులే కాకుండా ఏస్. బి. ఐ బ్యాంక్ వినియోగదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి 9వ వార్డు శాంతి నగర్ లో సీసీ రోడ్,డ్రైనేజ్ లు నిర్మాణానికి కృషిచేయాలని స్తానికలు కోరుతున్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు లేక ఇక్కట్లు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): ఏజెన్సీ ముఖద్వారం అయిన నర్సీపట్నం లో ట్రాఫిక్ ఇబ్బందులతో వహనదరు లే కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .నియోజకవర్గం ప్రధాన కూడలి అయిన నర్సీపట్నం లో రోజు రోజు కూ ట్రాఫిక్ రద్దీ అధికమవుతున్నాయి.ముఖ్యముగా ఆర్. టీ. సీ కాంప్లెక్స్ సమీపం లో థియేటర్ లు , పెట్రోల్ బంక్ లు ,దుర్గ దేవి ఆలయం ,ప్రైవేట్ విద్యా సంస్థలు ఉండడంతో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వాహనాల రద్దీ అధికముగా ఉండడంతో విద్యార్థులు ,వాహనదారులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురకోవలసిన పరిస్థితి ఉత్పన్నం అవుతున్నది .ఈ విషయం లో స్థానిక పోలీస్ లు విధి నిర్వహణ లో ఎంత జాగ్రత్తలు తీసుకుంటున్న ఫలితం లేదని ప్రజలు తెలిపారు. ముఖ్యముగా అధిక జన సంచారం,వాహనాల రద్దీ ఉన్న ఆర్. టీ. సీ కాంప్లెక్స్ సమీపం లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్ లు లేకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానిక వ్యాపారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి కాంప్లెక్స్ సమీపం లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్ లు ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

7981083659
FLAT FOR SALE
###################
YENDADA RAJEEV NAGER 1300 SFT 3BHK WEST FACING FLAT FOR SALE.. AVAILABLE IN 4th &5th . LIFT & CAR PARKING . & POWER .PER SFT 5500/- INCLUDING AMINITES . REGISTRATION & GST EXTRA.
HANDOVER IN 3 MONTHS
EAST FACING 3 BHK FLAT ALSO AVAILABLE IN 5th FLOOR .
K S KUMAR
7981083659

# 20 కోట్ల వ్యయంతో కరీంనగర్‌లో శ్రీవారి ఆలయం : సుబ్బారెడ్డి

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో కొలువైన వెంకటేశ్వరస్వామి అంటే తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు ఎనలేని భక్తి. ఈ క్రమంలోనే ఉత్తర తెలంగాణ ప్రజలకు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేరువ చేయడానికి కరీంనగర్ కేంద్రంగా టీటీడీ ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కరీంనగర్ లో పది ఎకరాల స్థలాన్ని కూడా టీటీడీ ఆలయ నిర్మాణానికి కేటాయించారు. దీంతో కరీంనగర్ జిల్లా వాసులకు ఆ దేవదేవుడి దర్శనం మరింత చేరువ కానుంది. కరీంనగర్ జిల్లా వాసుల కల నెరవేర్చడం కోసం స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్రంగా కృషి చేశారు.

ఈ కృషి ఫలితంగానే కరీంనగర్ కేంద్రంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. హైదరాబాద్లోని నివాసంలో టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, కరీంనగర్ టీటీడీ ఆలయ నిర్మాణ అనుమతి పత్రాలను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కు, మంత్రి గంగులకు, టీటీడీ తెలంగాణా లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావులకు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ చైర్మన్ వై.వీ సుబ్బారెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి మేరకు తెలంగాణలో శ్రీవారి ఆలయం నిర్మాణం చెయ్యనున్నామన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కరీంనగర్ పట్టణంలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నా మని పేర్కొన్నారు. 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆలయానికి మే 31 వ తేదీన భూమిపూజ చేస్తామన్నారు.

మే 31వ తేదీ ఉదయం ఏడు గంటల 26 నిమిషాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వేద మంత్రోచ్చారణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. త్వరిత గతిన శ్రీవారి ఆలయ నిర్మాణ పనులు మొదలుపెట్టి సాధ్యమైనంత త్వరలోనే ఆలయాన్ని అందుబాటులోకి తెస్తామని ఆయన వెల్లడించారు.

Join hands with the best in education.
SR Educational Academy is recruiting!
WANTED
SR Educational Academy requires well qualified, experienced teaching staff to work in Telangana & Andhra Pradesh.
JEE - (MAIN / ADVANCED) / NEET / EAMCET / IPE
MATHS, PHYSICS, CHEMISTRY, BOTANY, ZOOLOGY
LANGUAGE FACULTY
ENGLISH, SANSKRIT
JL'S FOR ALL SUBJECTS. Salary is not a constraint for deserving candidates CAMPUS INCHARGE
DEMO & WALK IN INTERVIEW on Sunday 14th May, 10 AM to 4 PM
Venue: SR JUNIOR COLLEGE
OPP-NEELAM JUTE MILL,SINGUPURAM,SRIKAKULAM,A.P-532185.
M: 9154854697
SR EDUCATIONAL ACADEMY
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA

విశాఖ సమాచారమ్
మంగళవారం 16-05-2023

# మనిషి విలువ

ఒక కుర్రవాడి కి హఠాత్తుగా సందేహం వచ్చింది. ఆ సందేహం అతన్ని నిలవలనీయలేదు, కూర్చోనీయలేదు. 'మనిషి విలువ ఏమిటి?' అన్నదే అతని సందేహం.

తన ప్రశ్నకి జవాబు తాతయ్య దగ్గరే ఉంటుందనిపించింది ఆ కుర్రవాడికి. వెంటనే తాతయ్య దగ్గరకి పరుగుపరుగున వెళ్లాడు.లి లి'తాతయ్యా! తాతయ్యా! మనిషి విలువ, మనిషి విలువ అంటూ ఉంటారు కదా! అసలు మనిషి విలువ ఏమిటి?' అని అడిగాడు.

కుర్రవాడి ప్రశ్నకి తాతగారు ఏమీ మాట్లాడలేదు కానీ చిరునవ్వుతో తన గదిలో ఉన్న బీరువాలోంచి ఒక రాయిని తీసి కుర్రవాడి చేతిలో పెట్టారు. 'ఈ వీధిలో ఉన్న దుకాణాల దగ్గరకి వెళ్లి, ఈ రాయి విలువ ఏమిటో ఒకొక్కరినీ అడిగి చూడు. కానీ పొరపాటున అమ్మవద్దు,' అన్నారు.

ఎర్రగా తళతళా మెరిసిపోతున్న ఆ రాయిని తీసుకుని కుర్రవాడు వీధిలోకి బయల్దేరాడు.

ముందుగా అతనికి ఓ పండ్ల దుకాణం కనిపించింది. దుకాణంలోకి వెళ్లి ఆ దుకాణదారుడికి తన దగ్గర ఉన్న రాయిని చూపించి 'దీన్ని తీసుకుని మీరేం ఇవ్వగలరు,' అని అడిగాడు. పండ్ల దుకాణదారుడు ఆ రాయిని ఎగాదిగా చూసి 'ఓ ఐదు డజన్ల యాపిల్స్ ఇస్తాను,' అని గొప్పగా చెప్పాడు.

ఆ తరువాత కుర్రవాడు ఓ కూరగాయల దుకాణంలోకి ప్రవేశించాడు. తన దగ్గర ఉన్న రాయిని చూపించి 'ఈ రాయికి బదులుగా మీరేం ఇవ్వగలరు?' అని అడిగాడు. దానికి ఆ దుకాణదారుడు 'నేను ఓ బస్తా బంగాళదుంపలు ఇచ్చేందుకు సిద్ధం,' అని చెప్పాడు.

తన రాయికి పండ్లు, కూరగాయల దుకాణాల దగ్గర అంతగా విలువ లభించడం లేదనుకున్నాడు కుర్రవాడు. దాంతో దగ్గరలో ఉన్న ఓ నగల దుకాణంలోకి వెళ్లాడు. దుకాణంలో కుర్రవాడు చూపించిన రాయిని చూడగానే నగల వర్తకుడు డంగైపోయాడు. 'ఈ రాయికి బదులుగా వంద గ్రాముల బంగారం ఇచ్చేందుకు సిద్ధం,' అనేశాడు. నగలవర్తకుడి మాటలకి కుర్రవాడు తెగ ఆశ్చర్యపోయాడు. తన తాతగారు ఇచ్చిన ఆ రాయి ఏమంత తీసిపారేయదగింది కాదనిపించింది అతనికి. దాంతో వాళ్లనీ వీళ్లనీ అడిగే బదులు ఓ రత్నాల వర్తకుడి దగ్గరకు వెళ్లాలనుకున్నాడు. దగ్గరలో అలాంటి వర్తకుడు ఎక్కడ ఉన్నాడో వాకబు చేసుకుంటూ ఓ రత్నాల వ్యాపారి దుకాణంలోకి అడుగుపెట్టాడు.

రత్నాల వ్యాపారి ముందు ఆ రాయిని ఉంచగానే ఆ వర్తకుడు తన కళ్లని తానే నమ్మలేకపోయాడు. ఓ ముఖమల్ వస్త్రం తీసుకుని బల్ల మీద పరిచి, కుర్రవాడి చేతిలోని రాయిని అపురూపంగా దాని మీద ఉంచాడు. 'ఇది మామూలు రాయి కాదు. ఇది ఓ గొప్ప పగడం. నా ఆస్తంతా అమ్మినా కూడా దీనిని నేను కొనలేను,' అంటూ తలవంచి ఆ రాయి ముందు మోకరిల్లాడు.

రత్నాల వ్యాపారి దుకాణంలో జరిగిన సంఘటనకి కుర్రవాడు తెగ ఆశ్చర్యపోయాడు. తన చేతిలో ఉన్న రాయిని పదిలంగా గట్టిగా పట్టుకుని అదెక్కడ చేజారిపోతుందో అన్న భయంతో తాతయ్య దగ్గరకు పరుగుతీశాడు. తాతయ్య కుర్రవాడు చెప్పిందంతా చిరునవ్వుతో విన్నాడు.

'ఇవాళ ఉదయం నువ్వు నన్ను మనిషి విలువ ఏమిటి అని అడిగావు కదా! నీకు ఎదురుపడిన అనుభవాలే నీ ప్రశ్నకు సమాధానంగా నిలుస్తాయి. నువ్వు ఆ అమూల్యమైన పగడంలాంటి వాడివి. కానీ నీకు జీవితంలో ఎదురుపడేవారందరూ నీకు తగిన విలువని అందిస్తారనుకోవడం అసాధ్యం. వాళ్ల వ్యక్తిత్వాన్ని బట్టి, విచక్షణని బట్టి నిన్ను అంచనా వేస్తుంటారు. జీవితంలో వాళ్లు విలువైనవి అనుకునేవాటికీ నీకూ పొంతన లేకపోవచ్చు. నిన్ను సరిగా అంచనా వేసే సామర్థ్యం వాళ్లకి ఉండకపోవచ్చు. ఎక్కడో ఒక చోట ఆ రత్నాల వ్యాపారివంటివాడు నీకు ఎదురుపడతాడు. నీ విలువని అంచనా వేయలేనని ఒప్పుకుంటాడు. కాబట్టి నీ విలువ ఇంత అని చెప్పడం అసాధ్యం. అలాగని ముందుగానే నిన్ను నువ్వు అంచనా వేసుకోవడం మూర?త్వం. ఎందుకంటే నువ్వు విలువకి అందని వాడివి. అలాగే ఉండేందుకు ప్రయత్నించు. నీ మీద నువ్వు గౌరవం ఉంచుకో! పండ్ల వ్యాపారీ, కూరగాయల వ్యాపారుల్లాగా నిన్ను తేలికగా అంచనా వేసిన చోట చవకగా అమ్ముడుపోవద్దు,' అని చెప్పుకొచ్చాడు.

ఇంతకీ మనిషి విలువ అమూల్యం అన్నమాట.

# మళ్లీ వచ్చే వినతులపై ఉన్నతాధికారులతో సమీక్షించండి



**విజయనగరం:** స్పందన కార్యక్రమంలో వచ్చే వినతులు పరిష్కరించినట్లు అధికారులు పేర్కొన్న తర్వాత ఆయా పరిష్కారంపై అర్జీదారుల్లో అసంతృప్తి వ్యక్తమైతే అటువంటి వినతులను మళ్లీతెరచి పరిష్కరించాల్సి వుంటుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ చెప్పారు. అటువంటి వినతులను మళ్లీ పరిష్కారం కోసం తెరచినపుడు ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు వాటిని పరిష్కరించిన తీరుపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా, ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందుతున్న వినతులకు సంబంధించి అర్జీదారుల్లో వాటి పరిష్కారం పట్ల సంతృప్తి వ్యక్తంకావడం లేదని దీనిపై అధికారులంతా ఆలోచించాలన్నారు. అర్జీదారుల్లో సంతృప్తి వ్యక్తమైతేనే ఆయా వినతులు సరైన రీతిలో పరిష్కరించినట్లు భావించాల్సి వుంటుందన్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అందుతున్న వినతుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. పరిష్కారం కోసం మళ్లీ తెరచిన ప్రతి వినతిని పరిష్కరించేందుకు ఒక అధికారిని నియమించాలన్నారు. విజయనగరం రూరల్ మండలంలో గత రెండు నెలల్లో మళ్లీ తెరచిన వినతులపై కలెక్టర్ సమీక్షించారు. ఏ కారణంతో వాటిని మళ్లీ తెరిచారనే అంశంపై ఆయా అధికారుల వివరణ అడిగారు. వినతుల పరిష్కారంలో కిందిస్థాయి సిబ్బందిలో తగిన అవగాహన కల్పించేందుకు వారు ఎలాంటి తప్పులు చేస్తున్నారు, వాటిని ఎలా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో, అర్జీదారుల్లో సంతృప్తి కలిగించవచ్చనే విషయంపై కలిగించాలన్నారు.

భవన నిర్మాణ కార్మికులు తదితర వర్గాల వారు జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలపై వినతులు అందించారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.ఎస్.ఎన్.దొర తదితరులు కూడా వినతులు స్వీకరణ చేపట్టారు.

**యునిసెఫ్ పోస్టర్లు ఆవిష్కరణ**

రాష్ట్రంలో బాల్యవివాహాలు నిరోధించడం, బాలికల ఆరోగ్యం, విద్యపై రూపొందించిన పోస్టర్లు, బాలికల్లో పోషకాహార లోపం నివారణ, బాలలు, యుక్త వయస్సు వారిని మాదక ద్రవ్యాలకు దూరంగా వుంచడం తదితర అంశాలపై అవగాహన కల్పించే దిశగా యునిసెఫ్(ఐక్యరాజ్యసమితి బాలల విద్య అభివృద్ధి నిధి) రాష్ట్ర ప్రభుత్వంతో కలసి రూపొందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ తదితరులు స్పందన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక పరివర్తన, ప్రచార సమన్వయకర్త బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో స్పందనకు 294 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, ఇంచార్జ్ డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణబీ బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-294 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**హిజ్రాలకు ఐ.డీ కార్డ్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు..:-** సోమవారం ఉదయం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా చేతులమీదుగా ఎనిమిది మంది హిజ్రాలకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ గుర్తింపు కార్డులను ఉపయోగించి హిజ్రాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు.. రైస్ కార్డు, పించను, బస్సు టికెట్ లో రాయితీ, ఇంటి స్థలం మొదలైన వాటి లబ్ది పొందుటకు ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఇన్ చార్జి డీఆర్వో కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 122 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సోమవారం 122 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, విద్యుత్ శాఖకు సంబంధించి 01, డి.సి.హెచ్.ఎస్.-1, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి 01, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 06, గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 10, జిల్లా పంచాయతీ అధికారికి 06, గృహనిర్మాణంకు సంబంధించి 12, మునిసిపల్ సమస్యలపై 5, రెవిన్యూకు సంబంధించి 80 వినతులు అందాయి.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.ఎస్.ఎన్.దొర తదితరులు కూడా వినతులు స్వీకరణ చేపట్టారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది భవన నిర్మాణకార్మికులు సమస్యలు పరిష్కారం చేయకుంటే ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల. రమణ, తెలిపారు. కోన. లక్ష్మణ అధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుంచి భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ గా బయలుదేరి నెహ్రూ చౌక్ జంక్షన్ మీదుగా ఆర్డీవో కార్యాలయంచేరి అక్కడ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ యాక్ట 1996. ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉన్నారు.

ఈ సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకుని సంక్షేమ కార్డులు ద్వారా సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారు, ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి పని చేయు ప్రదేశములలో ప్రమాదములు వలన మరణించిన లేక సహజ మరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేదా పాక్షికంగా అంగవైకల్యం కలిగిన కార్మికులవారి కుటుంబములకు ఇచ్చే పారితోషికములతో పాటు భార్య లేదా కుమార్తెలకు సంబంధించిన రెండు కాన్పులకు ఇచ్చే పారితోషికములు మరియు కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్షిప్. చివరకు వేసవికాలంలో పని ప్రదేశాలు. సెంటర్లలో చలివేంద్రాలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ వంటివి నిలిపివేసి ఉన్నారు, గతంలో కరోనా మహమ్మారి కారణం గాను ఇసుక కొరత కారణంగానూ ఉపాధి లేక అప్పులు చేయలేక అనేక మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు గురైన అయ్యారు.

నూతనంగా సంక్షేమ బోర్డు కార్డుల కొరకు అప్లై చేసుకున్న కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు మంజూరుచేయాలని , సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు వినతిపత్ర సమర్పించారు కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మిక సంఘం, నాయకులు. నారాయణ, నక్కరాజు.కొండలరావు, కంచపాటి శ్రీనివాస రావు,భూపాలం. మహాలక్ష్మి నాయుడు, వియ్యపు. రాము, రాయి. సింహాంద్రీ, కె. శ్రీనివాస్ రావు లెక్కల. లక్ష్మి,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# 29.98 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 72వ వార్డు లో అభివృద్ధి కొరకు పోలీస్ స్టేషన్ కోడలి సమీపంలో 100 అడుగుల రోడ్డు అనుకుని వున్న కల్వర్ట్ 72వ వార్డు ఇన్ ఛార్జ్ సిరాట్ల శ్రీనివాస్ (వాసు)ఆధ్వర్యం లో గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదగా 29.98 లక్షలు కల్వర్ట్ నిమిత్తము శంకు స్తాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జి. వి. యం సి.సిబ్బంది, మరియు సచివాలయం సిబ్బంది, వై యస్ ఆర్ సి పి నాయకులు మధు, పరీదుల శ్రీనివాస్ రావు మరియు తదితరులు పాల్గన్నారు.

# విజయవంతంగా ఉచిత ఎముక సామర్థ్య పరీక్షలు




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక వై యస్ ఆర్ సి పి కార్యాలయం లో, 72వ వార్డు ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) " ఆధ్వర్యం లో సోమవారం పేద ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరనీ గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాజువాక నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పరీక్షలు బయట హాస్పిటల్స్ లో సుమారుగా రెండు వేలు నుంచి మూడు వేలు వరకు కర్చు అవుతుందని అటువంటిది సింగపూర్ హెల్త్ అకాడమి సర్టిఫైడ్ డాక్టర్ ఇమాని శ్రీనివాస్ రావ్ ప్రత్యేకించి హైదరాబాద్ నుండి వచ్చి ఉచితంగా ఏముక సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటం విశేషం అన్నారు. పేద ప్రజలను ఉద్దేశించి ఇటువంటి కార్యక్రమం చేయడం అభినందనయమని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినటువంటి సిరట్ల శ్రీనివాస్(వాసు) మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉరుకూటి అప్పారావు, ధనలక్ష్మి, మధు, విజయ, నాగమణి, వరలక్ష్మి, పద్మ, పరీదుల శ్రీనివాస్, సాయి, రమేష్, అప్పల రాజు, వై ఎస్ అర్ సి పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో విహెచ్‌పి, బజరంగ్ దళ్ శోభాయాత్ర



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మహా పుణ్యక్షేత్రమైన పిఠాపురం, పాదగయ క్షేత్రం నుండి బయలుదేరి పట్టణమంతా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు. శోభాయాత్రతో పట్టణమంతా అంతా జై శ్రీరామ్ జై హనుమాన్ నామాలతో మారుమ్రోగింది. హిందువులు ఐక్యత దేశానికి శ్రీరామరక్ష అని, కులాలలకు అతీతంగా, ప్రాంతాలకి అతీతంగా, రాజకీయాలకు అతీతంగా హిందువులు అందరూ ఐకమత్యంగా కలిసి ఉండాలని బజరంగ్ దళ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు డి. వేంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శోభాయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాదగయ క్షేత్రమువద్ద ఏర్పాటు చేసిన భారీ ఆంజనేయ స్వామి వారి ఫ్లెక్సీ భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆదిపరాశక్తి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ నిత్యవిద్యానంద భారతీ స్వామీజీ శోభాయాత్రకు విచ్చేసి దేశం సుభిక్షంగా వర్ధిల్లాలి అని, భారతదేశం అఖండంగా వెలగాలని, హిందువులందరూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటించి, మన సంస్కృతి వైభవాలను వెలుగెత్తి చాటాలని ఈ పిఠాపురం మహా పుణ్యక్షేత్రానికి చాలా ప్రత్యేకత ఉన్నదని, సాక్షాత్తు శ్రీ దత్తాత్రేయులు వారే ఇక్కడ జన్మించారని, అష్టాదశ శక్తిపీఠాలలో 10వ శక్తిపీఠమని, ఆ మహాశివుడు కుక్కుటేశ్వరునిగా వెలుగొందుచున్నాడని, పంచమాధవ క్షేత్రాలలో ఈ క్షేత్రం ఒకటని, ఇలాంటి పుణ్యక్షేత్రంలో జన్మించిన వారందరూ ధన్యులని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బిక్కిన రాజు, కార్యదర్శి మణి కుమార్, జయ హనుమాన్ సేవా సమితిఅధ్యక్షులు సురేంద్ర దత్త,చెల్లుబోయిన సతీష్, ఓప్ సింగ్, దడాల నాని, అల్లం కిషోర్, గంధం గోవింద్, రమణ,గో సేవకుడు గోవిందరాజులు, వి హెచ్ పి, బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్ సప్లిమెంట్స్ ఎక్కువగా తీసుకుంటున్నారా?



ఒక మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే శరీరానికి విటమిన్స్, మినరల్స్ రెండూ అందాలి. అన్నీ కలగలిపి ఉంటేనే పోషకాహారమవుతుంది. ప్రపంచంలో అన్ని వయసుల వారు ఫుడ్ సప్లిమెంట్ల రూపంలో విటమిన్ మాత్రలను ఉపయోగిస్తున్నారు. ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. దీనివల్ల మనకు అనారోగ్యం కలగకుండా ఉంటుంది. అయితే వైద్య నిపుణులు ఎంత మోతాదులో అయితే సూచిస్తారో అంత మోతాదులోనే వీటిని తీసుకోవాల్సి ఉంటుంది.

మోతాదు మించితే దుష్ప్రభావాలు: మోతాదు మించి తీసుకుంటే దుష్ప్రభావాలు కలుగుతాయి. విటమిన్ సి సురక్షితమైనదని అందరూ భావిస్తారు. కానీ అది డోస్ ఎక్కువైతే జీర్ణ సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అంతేకాదు. కిడ్నీలో రాళ్ల ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అలాగే విటమిన్ బి12ను కూడా కొద్ది మోతాదులోనే తీసుకోవాలి. ఇది అందరికీ పడదు. దీన్ని తీసుకున్న తర్వాత విరేచనాలు, తల తిరగడం లాంటి లక్షణాలు కనపడితే అది మనకు పడలేదని అర్థం చేసుకోవాలి. వెంటనే వైద్యులను సంప్రదిస్తే బీ12 అవసరమైనవారికి ఇంజెక్షన్ రూపంలో ఇస్తారు.

**వైద్యుల సూచించిన మేరకే..:**

ఒమెగా 3 మన శరీరానికి పడకపోతే నోటి దుర్వాసన వస్తుంది. అంతేకాకుండా జీర్ణ సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రక్తం పలచనయ్యేందుకు ఈ సప్లిమెంటు ఉపయోగిస్తుంటే.. ఒకవేళ అది పడకపోతే రక్తస్రావం జరుగుతుంది. అలాగే ఐరన్ సప్లిమెంట్ పడకపోతే మలబద్దకం ఏర్పడుతుంది. తల తిరగడం లాంటి సమస్యను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఐరన్ మోతాదు పెరిగితే హిమక్రోమోటోసిస్ పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. హెర్బల్ ఔషధాలు, బరువు తగ్గేవి, హార్మోన్ ఆధారిత ఔషధాలతో కొన్ని రిస్క్ లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సొంతంగా అసలు తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు మాత్రమే విటమిన్ సప్లిమెంట్లను తీసుకోవాలి.

# పొరపాటున కూడా నేరేడు పండును వీటితో కలిపి తీసుకోవద్దు!



నేరేడు పండును ఎక్కువగా తీసుకోవడంవల్ల కూడా కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కొన్ని ఇతర పదార్థాలతో కలిపి తినకూడదని చెబుతున్నారు.

రోజురోజుకు పెరుగుతున్న ఎండలు అందరినీ అతలాకుతలం చేస్తున్నాయి. చాలా మంది వడదెబ్బకు గురవుతున్నారు. వేసవి కాలంలో పుష్కలంగా లభించే కొన్ని పండ్లు ఉన్నాయి. అవి తీసుకుంటే వడదెబ్బ నుంచి రక్షణ కల్పించడమే కాక మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. నేరేడుతోపాటు పుచ్చకాయ, దోసకాయ కూడా ఆరోగ్యానికి మంచిది. పలు వ్యాధుల ప్రమాదాన్ని ఇవి తగ్గిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరం సరైన రీతిలో పనిచేయడానికి ఇవి సహాయపడతాయి. చాలా రుచిగా ఉండే ఈ పండు కోసం ఏడాది కాలం వేచిచూడాల్సిందే. అనేక ఔషధ గుణాలతోపాటు షుగరు, రక్తహీనత, ఇన్ఫెక్షన్ లాంటి సమస్యలను నియంత్రించడంతో సహాయపడతాయి. నేరేడు పండు ఎక్కువగా తీసుకుంటే అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి.

నేరేడు పండుతో పాటు పసుపును కలిపి తీసుకోకూడదు. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండు తిన్న వెంటనే పసుపు తీసుకోకూడదు. ఈ రెండూ కలవడంవల్ల కడుపు నొప్పి వస్తుంది. ఈ రెండింటి మధ్య కనీసం 30 నిమిషాల అంతరం ఉండాలి.

నేరేడు పండు,పాలు కలిపి తీసుకోకూడదు. నేరేడుతో పాలు తాగడం వల్ల శరీరానికి హాని కలుగుతుంది. వాటిని ఒకేసారి తింటే జీర్ణక్రియ వ్యవస్థ దెబ్బతింటుంది. ఫలితంగా గ్యాస్ పెరుగుతుంది.

పచ్చళ్లు, నేరేడు పండు కలిపి తీసుకోకూడదు. ఈ రెండింటి కలయిక విష ప్రభావానికి గురిచేస్తుంది. విరేచనాలు, అజీర్ణం, గ్యాస్, కడుపు నొప్పి వస్తాయి. ఈ రెండింటి మధ్య కనీసం 30 నిమిషాల అంతరం ఉండాలి.

నేరేడు పండ్లను ఖాళీ కడుపుతో తినకూడదు. కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీని పెంచడంతోపాటు విరేచనాలను కలగజేస్తుంది. మధ్యాహ్నం లేదా సాయంత్రం మాత్రమే తీసుకోవాలి. శరీర ఉదర కుహరం, ఆహార పైపు, మెడను దెబ్బతీయడంతోపాటు కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది.

# షుగర్ పేషంట్స్ కోసం బెస్ట్ షుగర్ ఫ్రీ ఫ్రూట్స్



నేటి యుగంలో మిమ్మల్ని ఫిట్ గా మరియు హెల్తీగా మార్చే జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం నివారించాల్సిన ఒక విషయం శరీరంలో షుగర్. ఊబకాయం వంటి వివిధ పరిస్థితులకు చక్కెర ప్రధాన కారణమని తెలిసింది. మీరు ప్రాసెస్ చేసిన చక్కెరలను వదులుకున్నప్పటికీ, మీరు పండ్ల చక్కెర ఉందని తెలుసుకోవడం మీకు కొత్తగా అనిపించవచ్చు.

డయాబెటిక్ పేషెంట్లు తమ షుగర్ లెవెల్స్‌పై చెక్ పెట్టాలి. అనేక రకాల పండ్లలో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది లేదా పూర్తిగా ఉండదు. అలాంటి పండ్ల కోసం మనం షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ అనే పదాన్ని ఉపయోగిస్తాము. సహజంగా చక్కెర లేని పండ్లు ఇక్కడ జాబితా చేయబడ్డాయి.

1. బొప్పాయి పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో సోడియం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఇది తక్కువ కొలెస్ట్రాల్ మరియు తక్కువ చక్కెర కంటెంట్‌తో సంబంధం కలిగి ఉంటుంది. తక్కువ సోడియం కంటెంట్ మరియు లైకోపీన్ యొక్క ఉనికి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది మరియు రక్త ప్రవాహాన్ని నియంత్రిస్తుంది. బొప్పాయి విటమిన్ ఎ, సి మరియు ప్రోటీన్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇందులో మంచి ఫైబర్ కూడా ఉంటుంది. షుగర్ ఫ్రీ ఫ్రూట్ వివిధ రకాల క్యాన్సర్ల నుండి కూడా రక్షిస్తుంది.

2. దోసకాయ పండు వేసవి కాలంలో ప్రసిద్ధి చెందింది. ఇది శరీరంపై శీతలీకరణ మరియు హైడ్రేటింగ్ ప్రభావాన్ని అందిస్తుంది కాబట్టి ఇది సలాడ్‌ల కోసం విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఎలాంటి డైట్ ప్లాన్ కోసం, పోషకాహార నిపుణులు ఎల్లప్పుడూ దోసకాయలను చేర్చమని సూచిస్తారు. పొటాషియం మరియు విటమిన్ సి దోసకాయలో లభించే పోషకాలు. మీరు వాటిని శాండ్‌విచ్‌లు, సూప్‌లు మరియు పాస్తాలో కూడా ఉపయోగించవచ్చు.

3. నిమ్మకాయలు మీరు మీ డైట్ ప్లాన్‌లో షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌గా నిమ్మకాయలను చేర్చుకోవచ్చు. ఇందులో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. అలాగే, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ రిఫ్రెష్ షుగర్ ఫ్రీ డ్రింక్స్‌కు ఇది మంచి ఎంపిక. ఒక గ్లాసు నీళ్లతో నిమ్మరసం కూడా బరువు తగ్గించే డైట్‌కి మంచి జోడింపు.

4. జామపండ్లు జామ అనేది అధిక ఫైబర్ కలిగిన పండు, ఇది మధుమేహ వ్యాధికి ఉపయోగపడుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయపడుతుంది మరియు అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. అలాగే, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (GI) ఉన్న ఏకైక తక్కువ చక్కెర పండు ఇది. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జామ పండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇంకా, ఇది టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ ప్రయోజనాలు తక్కువ షుగర్ డైట్ ప్లాన్‌కి ఇది మంచి ఎంపిక.

5. పుచ్చకాయ అనేది అధిక మొత్తంలో విటమిన్ సి కలిగి ఉండే ఒక హైడ్రేటింగ్ పండు. గమనించదగ్గ వాస్తవం ఏమిటంటే 100 గ్రాముల పండులో కేవలం ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. జామపండ్ల మాదిరిగానే, పుచ్చకాయలలో గ్లైసెమిక్ లోడ్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి మీరు పుచ్చకాయ తింటే, మీ రక్తంలో చక్కెర స్థాయిలు తక్షణమే పెరగవు. సరైన విటమిన్ల ఉనికి కూడా సరైన హైడ్రేషన్ స్థాయిని నిర్ధారిస్తుంది. అలాగే, పుచ్చకాయల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు విటమిన్ ఎ, లైకోపీన్ మరియు తక్కువ పిండి పదార్థాలు ఉంటాయి. అధ్యయనాల ప్రకారం, పుచ్చకాయలను సహజ వయాగ్రాగా కూడా పరిగణిస్తారు.

6. అవోకాడో పోషకాహార నిపుణులు అవోకాడోను ఆహార ప్రణాళికలకు ఉత్తమమైన వస్తువుగా ఇష్టపడతారు. దీనికి కారణం అధిక మొత్తంలో పోషకాలు మరియు తక్కువ చక్కెర కంటెంట్. అలాగే, అవకాడోలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. అవోకాడోలను చాలా మంది పూర్తి ఆహారంగా పిలుస్తారు మరియు వివిధ రకాల వంటలలో ఉపయోగించవచ్చు. అవకాడోలో ఫైబర్, విటమిన్ ఎ, సి, ఇ, కె మరియు బి6 పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం మరియు రాగి వంటి ఖనిజాలు కూడా అవకాడోలో ప్రధాన కంటెంట్.

7. ద్రాక్షపండు డైటీషియన్లు మరియు పోషకాహార నిపుణుల కోసం, ద్రాక్షపండ్లు డైట్ ప్లాన్‌లో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ద్రాక్షపండులో తక్కువ మొత్తంలో చక్కెర ఉంటుంది మరియు షుగర్-కాన్షియస్ కోసం కొవ్వు రహితంగా ఉంటుంది. దగ్గు మరియు జలుబు పరిస్థితులలో పండు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి మొత్తంలో విటమిన్ సి కంటెంట్‌ను కలిగి ఉంటుంది మరియు స్కర్వీ నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది.

8. స్ట్రాబెర్రీలు & బ్లాక్బెర్రీస్ స్ట్రాబెర్రీలో ఉండే పోషకాల గురించి అందరికీ తెలుసు. 100 గ్రాములలో, 5 గ్రాముల చక్కెర కంటెంట్, 2 గ్రాముల ప్రోటీన్ మరియు 5.5 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. అలాగే, బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెర రహిత పండ్లు మంచి ఆహార ఎంపికగా ఉంటాయి.

9. కివి కివీఫ్రూట్ అని కూడా పిలువబడే ఆకుపచ్చ రంగు పండు విటమిన్ సి మరియు ఫైబర్ యొక్క గొప్ప మూలం. ఇంకా, ఒక కివీ ముక్కలో కేవలం 6 గ్రాముల చక్కెరతో, ఇది ఒక మంచి షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌ని వెతుకుతున్న వారికి అందిస్తుంది. విటమిన్ ఇ, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పోషకాలతో నిండిన సిట్రస్ పండు ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తుంది మరియు తద్వారా ఆరోగ్యకరమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

# బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని చపాతీలు తినాలి?



భారతీయులు ఎక్కువగా తినే ఆహారాల్లో వరి అన్నం తర్వాతి స్థానం చపాతీదే. బరువు తగ్గాలనుకునే వారికి చాలా మంది చెప్పే సలహా అన్నం తినడం మానేసి చపాతీ తినమని అంటారు. మధ్యాహ్నం అన్నం, రాత్రి వేళ ఒకటీ రెండూ చపాతీ తినాలన్నది చాలా మంది సూచన.

చపాతీలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల వల్ల ఎక్కువ సేపు కడుపు నిండి ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఆకలి వేయదు. అసలు బరువు తగ్గడానికి రోజూ ఎన్ని చపాతీలు తినాలి, ఎప్పుడు తినాలి, చపాతీలు ఎలా తింటే బరువు తగ్గవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

చపాతీలోని పోషక విలువలు: లి ఒక చపాతీలో (27గ్రా) ఎన్ని పోషకాలు ఉంటాయంటే లి కొవ్వు - 2.5గ్రా లి ఉప్పు - 80 మి.గ్రా లి పొటాషియం - 53 మి.గ్రా లి కొలెస్ట్రాల్ - 0 మి.గ్రా లి కార్బోహైడ్రేట్లు - 12 గ్రా లి ప్రోటీన్ - 2.1 గ్రా లి ఫైబర్ - 2.6 గ్రా

సాధారణంగా చపాతీలో(నెయ్యి లేదా నూనె కలపని) అధిక కొవ్వు, కొలెస్ట్రాల్ ఉండదు. అలాగే అందులో ఫైబర్ కంటెంట్ అధిక మొత్తంలో ఉంటుంది. చపాతీలో విటమిన్ బి1, బి3, బి5, బి6, బి9, విటమిన్ ఇ వంటి విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే ఐరన్, మెగ్నీషియం కూడా చపాతీ ద్వారా లభిస్తాయి.

బరువు తగ్గడానికి రోజూ ఎన్ని చపాతీలు తినాలి? ఒక చిన్న చపాతీలో దాదాపు 81 కేలరీలు ఉంటాయి. మధ్యాహ్నం పూట రెండు చపాతీలు తినేసి, 300 కేలరీలకు తగిన ఇతర ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు తినొచ్చు. చపాతీలలోనే కాకుండా కూరగాయలు, పండ్లలో కొంత మొత్తం పిండి పదార్థాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి.

రోజూ తినగలిగే గోధుమ చపాతీల సంఖ్య రోజూ ఎన్ని కేలరీలు తీసుకుంటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు రోజుకు నాలుగు చపాతీలు తినాలని అంటారు.

ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ పాటించే వారు మధ్యాహ్న భోజనంలో చపాతీలు తీసుకుంటే ఇతర ఆహార పదార్థాలను తగ్గించుకోవాలి. 350 కేలరీలకు మించకుండా చపాతీలు, కూరగాయలు, సలాడ్లు తీసుకోవాలి. అంతకు మించి తీసుకుంటున్నట్లు అనిపిస్తే చపాతీ సంఖ్యను తగ్గించుకోవాలి.

బరువు తగ్గడానికి ఏ రోటీ మంచిది? ఎక్కువ మంది గోధుమ చపాతీలను ఎక్కువగా తింటుంటారు. జొన్న, రాగి, మిల్లెట్, సజ్జలు, వోట్స్ తో చేసిన చపాతీలు కూడా కొందరు తింటుంటారు. మిగతా వాటితో పోలిస్తే సజ్జలతో చేసిన చపాతీలు చాలా పోషకమైనవని చెబుతారు. సజ్జల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగించడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే సజ్జల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

# ఈ వేసవిలో జుట్టు ఆరోగ్యంగా మెరిసిపోవాలంటే ఈ పనులు మాత్రం చేయకుండి...!



ప్రతి సీజన్‌లో ప్రజలు అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ఆయా రుతువులను బట్టి చర్మ, జుట్టు సమస్యలు కూడా వస్తాయి. కొన్ని అలవాట్లు మంచివి అయినట్లే, కొన్ని అలవాట్లు చెడ్డవి. ఈ వేసవిలో మీరు చేయవలసిన కొన్ని చెడు అలవాట్లను ఈరోజు చూద్దాం. మీ జుట్టు విషయానికి వస్తే, అదనపు శ్రద్ధ వహించండి. వేసవి వేడి, ఎండ, కొలనులు, బీచ్‌లు మరియు వాయు కాలుష్యం మధ్య, మన జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన సంరక్షణను పొందేలా చూసుకోవాలి.

సంవత్సరంలో ఈ సమయంలో సూర్యుడు బలంగా మరియు పొడిగా ఉన్నందున, మీ జుట్టు తంతువులు ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంది. అవి పొడిగా మరియు పెళుసుగా ఉంటాయి. వేసవిలో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు మరియు సహజ ఉత్పత్తులు ఉన్నాయి. ఈ వేసవిలో మీరు చేయవలసిన కొన్ని జుట్టు సంరక్షణ అలవాట్లు ఇక్కడ ఉన్నాయి.

ఎండలో ఉండటం వేసవిలో మీ జుట్టు సూర్యకిరణాలకు గురైనప్పుడు, అది అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. మీ జుట్టు చాలా మృదువైనది. విపరీతమైన ఎండ ప్రభావాలకు వ్యతిరేకంగా మీ జుట్టు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉంచుకోవడానికి ముఖ్యమైన విటమిన్లు మరియు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. లేకపోతే, జుట్టు దాని పాత్రను కోల్పోతుంది. మీరు సూర్యుడిని ఆస్వాదించబోతున్నట్లయితే, మీరు మీ తల చుట్టూ టోపీలు లేదా చున్నీలతో కూడా వెళ్ళవచ్చు.

పూల్ లో అదనపు సమయం వేసవి రోజున మీ జుట్టు తడిగా ఉన్నప్పుడు, అది త్వరగా స్పాంజి లాగా నీటిని పీల్చుకుంటుంది. వేసవి రోజుల్లో స్విమ్మింగ్ పూల్స్‌లో ఎక్కువ సమయం గడపడానికి అందరూ ఇష్టపడతారు. ఈత కొలనులలో క్లోరిన్ యొక్క తక్కువ %జూ౦% జుట్టు పొడిగా, బలహీనంగా మరియు పెళుసుగా ఉంటుంది. మీరు సముద్రం లేదా కొలనులో ఈత కొట్టినట్లయితే, ముందు మరియు తరువాత మీ జుట్టును తేమగా చేసుకోండి మరియు అవసరమైతే, అవసరం లేని తేలికపాటి మాయిశ్చరైజింగ్ క్రీమ్‌ను ఉపయోగించండి.

వేడి నీటిలో స్నానం వెచ్చని స్నానం ఎంత విశ్రాంతినిస్తుందో మనందరికీ తెలుసు. కానీ వేడి నీళు ౖ చర్మం లాగానే మీ జుట్టులోని సహజ నూనెలను కరిగిస్తాయి. అదనంగా, అధిక ఉష్ణోగ్రతలు తలపై ఉన్న సేబాషియస్ గ్రంథులను ప్రేరేపిస్తాయి. అవి ఇప్పటికే వెచ్చని వాతావరణం ద్వారా ఇంధనంగా ఉన్నందున మరింత నూనెను ఉత్పత్తి చేస్తాయి. అందువలన, స్నానం కోసం నీటి ఉష్ణోగ్రత వేడి మరియు చల్లని రెండు ఉండాలి. వేడి నీళ్లను ఇష్టపడే వారు చల్లటి నీటితో జుట్టును చివరిగా కడగాలి. మీ జుట్టు యొక్క బలం మరియు ప్రకాశాన్ని పెంచుతుంది.

స్నానం చేసిన తర్వాత చేయవలసినవి మరియు చేయకూడనివి మీ జుట్టు నుండి నీటిని త్వరగా తొలగించడానికి మీ జుట్టును టవల్ తో రుద్దకండి. బదులుగా, అదనపు నీటిని తొలగించడానికి కాటన్ బట్టతో తలను తుడవాలి. మీ జుట్టును దువ్వేటప్పుడు చెక్క దువ్వెనలను ఉపయోగించి ప్రయత్నించండి. ఎందుకంటే అవి జుట్టు తంతువులను పగలగొట్టవు. మీ జుట్టును ఆరబెట్టడానికి ఉత్తమ మార్గం సహజంగా ఆరనివ్వడం. కానీ మీరు హీట్ సోర్స్ (బ్లో డ్రైయర్ లేదా ఫ్లాట్ ఐరన్ వంటివి) ఉపయోగించాల్సి వస్తే, ఈ హీట్ సోర్స్‌లు జుట్టు పొడిబారడానికి కారణమవుతాయి. అవి జుట్టును బలహీనం చేసి పెళుసుగా మార్చుతాయి.

జుట్టును చాలా గట్టిగా కట్టుకోవడం వేసవిలో పొడవాటి జుట్టును కాపాడుకోవడం చాలా కష్టమైన పని. కాబట్టి ఇది ఎల్లప్పుడూ నిర్వహించబడాలి. వేసవిలో పొడవాటి జుట్టు మీకు అనేక సమస్యలను సృష్టిస్తుంది. మీ జుట్టుకు హాని కలిగించని భాగాలను ఎంచుకోండి మరియు వాటిని లాగడం లేదా చిట్లకుండా జాగ్రత్తగా విప్పాలి.

తప్పు ఉత్పత్తులను ఉపయోగించడం వేసవిలో మీ జుట్టు పొడిబారినట్లు మరియు చిట్లినట్లు అనిపిస్తే, మీ సాధారణ ఉత్పత్తులను మార్చడానికి వెనుకాడకండి. బదులుగా, తేలికపాటి ఉత్పత్తులతో వేసవి జుట్టు సంరక్షణ దినచర్యను నిర్మించడంలో పెట్టుబడి పెట్టండి. వేసవిలో, మీ జుట్టు సంరక్షణ ఒక సవాలుగా ఉంటుంది. కానీ ఈ రొటీన్‌లను మీ హెయిర్ కేర్ రొటీన్‌కి జోడించడం వల్ల మీ సమయం మరియు డబ్బు ఆదా అవుతుంది.

# వేప ఆకులో అద్భుతమైన ఔషధ గుణాలు



ప్రస్తుత రోజుల్లో చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పుడున్న జీవనశైలి కారణంగా వివిధ వ్యాధులకు గురవుతున్నారు. మన ఆరోగ్యాన్ని మన చేతుల్లో ఉంచుకునేందుకు ఎన్నో మార్గాలున్నాయి. వాటిని పాటిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చన్నది నిపుణుల అభిప్రాయం. అయితే వేప ఆకు గురించి అందరికి తెలిసిందే. ఇందులో ఎన్నో ఔషధ గుణాలున్నాయి.

వేప ఆకు రసం మధుమేహం ఉన్నవారికి ఎంతో ప్రయోజనం. అలాగే అన్ని క్యాన్సర్లను నివారిస్తుంది. ఇదొక్కటే కాదు, అనేక ఇతర వ్యాధులను ఎదుర్కొనే శక్తి ఈ ఆకుకు ఉంది.

మధుమేహం ఉన్నవారికి ప్రతి రోజు వేప ఆకులను తీసుకుంటే అదుపులో ఉంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే పదార్థాలు ఇన్సులిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. నిత్యం వేప ఆకులను తింటే మధుమేహం రాకుండా ఉంటుంది.

అలాగే నోటిలో చాలా సూక్ష్మక్రిములు నివసిస్తాయి. ఇది శుభ్రం చేయకపోతే, ఇది వివిధ వ్యాధులకు దారితీస్తుంది. వేప ఆకుల్లో ఉండే క్రిమినాశక గుణాలు దీనికి వ్యతిరేకంగా పోరాడుతాయి.

కాలం గడుస్తున్న కొద్దీ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. వేప ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను ఆపుతాయి. అంతే కాదు ఈ ఆకు శరీరంలోని మృతకణాలను కూడా తొలగించగలదు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 85వ వార్డు గొన్నవాన్నపాలెంలో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువజాము నుండే అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.. ఆంజనేయస్వామిని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు , గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి తదితరులు అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సుమారు 3000 మందికి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.. ఈ అన్న సమారాధనను ప్రముఖులు చేతుల మీదుగా ప్రారంభించబడింది. చుట్టుపక్కల భక్తులు ప్రజలు తదితరులు ఈ అన్న సమారాధనలోపాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందించారు.

## అనకాపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణ లో ఉన్న శ్రీ నాగదుర్గమ్మ ఆలయం వద్ద కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద ప్రత్యేక పూజలు చేసి, అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన హనుమాన్ యజ్ఞంలో పలకా యశోద రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్. బుద్ధనాగేశ్వరరావు, సెక్రెటరీ పాలమర శెట్టి కాళిదాస్, కోశాధికారి దాడి పరదేశి నాయుడు, కొలగార్ల సంఘం, గుమస్తాల సంఘం, కార్మికుల సంఘం, శ్రీనాగదుర్గమ్మ కమిటీ, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ ఎరువుల దుకాణంలో అగ్ని ప్రమాదం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ లో శ్రీ లక్ష్మి సాయి ఏజెన్సీ ఎరువులు, పురుగుల మందు షాపులో ఆదివారం తెల్లవారుజాము మూడు గంటల సమయములో అగ్ని ప్రమాదం , 20 లక్షల ఆస్తి నష్టం జరిగింది. స్థానికులు రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం గండి లోకేశ్వరరావు. పంచాయితీ 2,9,10 షాపులు గత కొన్ని ఏళ్లుగా అద్దెకి తీసుకొని ఎరువులు పురుగుల మందు వ్యాపారం నిర్వహిస్తున్నారు. 2 నెంబరు షాపులో దుకాణం ఉండగా, వెనుక ఉన్న 9 10 నెంబర్ గల షాపులో ఎరువుల బస్తాలు నిలువ ఉంచుతున్నారు. వెనక షాపుల వద్ద గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు అట్ట ముక్కలు, ప్లాస్టిక్ సంచులు, గోను సంచులు నిల్వ ఉంచుతుంది. ఒక్కసారిగా ఆ చెత్త నుంచి వెనక ఉన్న దుకాణంలో మంటలు వ్యాపించడంతో లోపల ఉన్న యూరియా, పొటాష్, బిజెపి సుమారు 900 వందల బస్తాలు పురుగు మందులు, విత్తనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి, దుకాణం నుంచి దట్టమైన పొగ రసాయనం వెలువడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రాంకీ, అనకాపల్లి అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే దుకాణంలో ఉన్న ఎరువులు పురుగుల మందులు పూర్తిగా కాళీ బూడిదయ్యాయి. ఆర్ఐ శ్రీలేఖ, వీఆర్వో వెంకటేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. 20 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వీఆర్వో తెలిపారు. ఈ. నివేదిక తాసిల్దార్ ప్రకాష్ రావు కు అందజేస్తామని పేర్కొన్నారు. వృద్ధురాలు ఉంచిన చెత్తలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిన సిగరెట్ పడటం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నామని అధికారులు తెలిపారు.

# వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద భారీ సమారాధన





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం వద్ద మెయిన్ రోడ్డు పై భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పరిశీలికలు దాడి రత్నాకర్, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు దంపతులు ప్రారంభించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా ఆలయాన్ని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి శెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో భాగంగా గౌరీ పరమేశ్వరుల కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాద బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, వీధి పెద్దలు గరికి వెంకట్రావు, ముత్త ఈశ్వరరావు, గొర్లి శేఖర్ ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా హనుమాన్ జయంతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్, సినిమా హాలు జంక్షన్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ స్టేషన్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉదయం 4 గంటల నుండి హోమాలు అభిషేకాలు నిర్వహించారు. వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పైల సన్యాసిరావు మాస్టర్ స్వామివారి దర్శనం చేసుకుని అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు 3000 మంది భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, జేఏసీ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పైల టీవీ అప్పారావు, గండి శ్రీనివాసరావు, సుంకర వెంకట రమణారావు, ఆటో జానీ, చుక్క అప్పలనాయుడు, సుబ్బారావు, గండి ప్రవీణ్, గండి అప్పారావు, గొర్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు బాంధవుడు వివి రమణ శత జయంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ రాజ్యసభ సభ్యులు, రైతు బాంధవుడు దివంగత వివి రమణ శతజయంతి సందర్భంగా కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ వివి రమణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ రమణ రైతుల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు అని అన్నారు. అనకాపల్లి నుంచి రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు ఎనలేని కృషి చేశారని అన్నారు. రైతులను వివిధ పరిశ్రమలకు తీసుకువెళ్లి వారికి పరిశ్రమల పట్ల అవగాహన కల్పించారన్నారు. 1950-60 మధ్యకాలంలో అనకాపల్లిలో గల రైతాంగాన్ని ఏకం చేసి వ్యవసాయదారుల సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. అనకాపల్లి పరిసర గ్రామాల్లోని రైతులను చైతన్యవంతులు చేసి కేవలం రెండు నెలల్లో సహకార చక్కెర కర్మాగారాన్ని కొనుగోలు చేసి ఫ్యాక్టరీ నడిపే విషయంలో రైతుల పెట్టుబడి ఇబ్బందులను గ్రహించి దానికి ఆర్థిక సహాయం నిమిత్తం విజయనగరం కోఆపరేషన్ సంస్థను స్థాపించి రైతులకు వ్యవసాయ రుణ వితరణ కార్యక్రమాన్ని చేపట్టి వారికి చేదోడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో 80 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కొణతాల భాస్కర్ , విల్లూరి రాము, బిశెట్టి కృష్ణప్పారావు, యల్లపు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో యువగళం సంఘీభావ పాదయాత్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాలు మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా అనకాపల్లి పట్టణంలోనీ నెహ్రూ చౌక్ జంక్షన్ నుండి సుంకర మెట్ట వరకు జరిగిన సంఘీభావ పాదయాత్రలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ , పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్ పాల్గొన్నారు.అంతకుముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ శ్రేణులు కోలాహలంగా పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల సురేంద్ర, మాధం శెట్టి నీల బాబు, సబ్బవరపు గణేష్, పాలారప్పు, త్రినాధ కొణతాల రత్నకుమారి, కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, సురే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహ పూరితంగా వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంపులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నది. పిల్లలు ఉత్సాహవంతంగా పాల్గొంటున్నారు. పిల్లలు మొబైల్, టి.వి తోనే కాకుండా ఏదైనా వారి అభిరుచులకు తగ్గట్టుగా, ఉపయోగకరంగా రొటీన్ కి భిన్నంగా వుండాలని కోరుకునే తలిదండ్రులకు ఈ క్యాంపులు ఎంతో ఊరటనిస్తున్నాయి. తాత అవ్వ చెప్పే కథలు, కల్పితాలనుంచి వచ్చే ఊహాశక్తిని పిల్లలలో పెంపొందించడం, ప్రకృతి పట్ల, సమాజం పట్ల ఆసక్తి పెంచడం, స్నేహితులతో ఆటలు, ఇంటి పనిలో సహాయం అలవాటు చేయడం ఇందులో భాగంగా వున్నాయి. వేసవి సెలవలు పిల్లలకు ఒక ఆట విడుపు కావాలి, మరచిపోలేని జ్ఞాపకం కావాలి. సెలవులు తరువాత స్కూలు, కాలేజీకి సంతోషంగా వెళ్ళాలి. వేలాది మంది బాలలు ఈ క్యాంపులలో పాల్గొంటున్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం తలిదండ్రులు, పాఠశాలలు మాత్రమే సరిపోవు వారి కోసం అనేక వేదికలు, వ్యక్తులు, సంస్థలు పని చేయాలి. అందుకే విసిసి ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నది. తలిదండ్రుల సహాయ సహకారాలు వుంటే మరింత మందిని ఈ క్యాంపులలో భాగస్వామ్యం చేయవచ్చు, అందించాలని కోరుతున్నాము.



పాటలు పాడించడం, నేర్పడం. బొమ్మలు వేయించడం, నేర్పడం, చిన్న చిన్న ఏకపాత్రలు, మైమ్ మొదలైనవి, పాటలకు నృత్యం నేర్పడం. బొమ్మలు ఉన్న కథల పుస్తకాలను ఇచ్చి చదివించడం, చదివిన కథను చెప్పించడం. ఓరిగామి, చిన్న చిన్న ప్రయోగాలను చేయించడం ఆకులు, పూలు, స్టాంపులు, కాయిన్స్ ఇలాంటివి సేకరించే అలవాటు చేయడం. ఐస్ బ్రేకింగ్ గ్ యాక్టివిటీస్ అలానే చిన్న చిన్న ఆటలు ఆడించడం చదరంగం చైనీస్ చెక్కర్ ఇలాంటివి అందరినీ భాగస్వామ్యం చేస్తూ సమిష్టితత్వం పెంచేవిధంగా నిర్వహించడం జరుగుతున్నది. ఏప్రిల్ 30 న వర్క్ షాప్స్ నిర్వహించిన తరువాత నగరంలో 45 చోట్ల క్యాంపులు నడుస్తున్నాయి. మొత్తం 100 ప్రాంతాల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కి రోటరీ క్లబ్ విశాఖపట్నం మరియు ఆసరా చారిటబుల్ సొసైటీ, వ్యక్తులు మరియు స్థానిక ప్రజలు సహకారం అందిస్తున్నారు. నగరంలో భీమిలి, మధురవాడ, అరిలోవ, మద్దిలపాలెం, జగదాంబ, కంచరపాలెం, గోపాలపట్నం, పెందుర్తి, మల్కాపురం, గాజువాక, స్టీల్, గంట్యాడ ప్రాంతాల్లో జరుగుతున్నాయి. జోన్ కన్వీనర్లు కొండమ్మ, కుమారి, నాగరాణి, అరుణ, ఎల్లాజి, రజని,కృష్ణారావు, లీలావతి,లక్ష్మి, అప్పారావు మరియు కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ జి.అజయ్, సెక్రటరీ ఎస్. హరిత, డి.శైలజ, రోషన్, నిఖిల్, సాయి, శ్రావణి, డి. నీలవేణి, గణేష్, స్వాతి, సంధ్య, అప్పలరాజు,రాజేశ్వరి, జాహ్నవి,భరత్, రోహిణి, కృష్ణవేణి వాలంటీర్లు ఈ క్యాంపుల నిర్వహణ చేస్తున్నారు.

## కొత్తకోట పంచాయితీలో కరెంట్ కష్టాలు

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. చోడవరం నియోజకవర్గం లో కొత్తకోట రెండో అతి పెద్ద గ్రామం గా అత్యధిక జనాభా కలిగిన వంటి గ్రామం గా ఉంది.గ్రామం లో 10,11 వార్డుల్లో విద్యుత్ సుమారు 15 రోజులు గా విద్యుత్ సరిగా ఉండటం లేదని విద్యుత్ ఉన్న సమయంలో లో ఓల్టేజ్ వస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. వేసవి కాలం లో విద్యుత్ సరిగా లేక ఎండ వేడి తట్టుకోలేక వృద్దులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.లో వాల్టేజ్ వల్ల మోటార్ లు తిరగటం లేదని నీటి ఇబ్బంది కలుగుతుందని విద్యుత్ పరికరాలు కూడా పాడవుతున్నయని వెంటనే విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టి కరెంట్ ఇబ్బందులు తొలగించాలి ప్రజలు కోరుతున్నాను.

# స్వాతంత్ర్య సమరయోధులు పేరేప మృత్యుంజయుడు వర్ధంతి (మే 16)

పేరేప మృత్యుంజయుడు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్యసమర యోధుడు.

పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకటసుబ్బయ్య, మహాలక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య గారి ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివారు. చదువయ్యాక (1933- 34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పనిచేశారు.1925-26 ప్రాంతంలో భానుమతి (1917) గారితో పెళ్లయింది. 1936 లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు.బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికుల్ని సంఘటితపరచటం మొదలుపెట్టారు.1941-42 ప్రాంతంలో యంవియన్ కపర్దీని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు



ప్రోత్సహించారు.1937-39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్యనారాయణరాజు, ఉద్దరాజురామం లతో కలిశారు.

1940-42 కాలంలో చినమల్లంగ్రామం వద్ద 60- 70 మంది పార్టీ కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణా శిబి రంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. దీనికి మృత్యుంజయుడు ప్రిన్సిపాలుగా ఉన్నారు. ఇందుకూరి సుబ్బరాజు మిలటరీ శిక్షణ నిచ్చారు. వ్యవసాయ కూలీ లతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు ఆఫీసుకి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940-42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఆ కాలంలో ఏలూరులో కాపురం ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు.1944-45లో జైలు నుంచి విడుదలయి వచ్చాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్యమండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లురామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చారు.నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవ కురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండేవారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ మొదలగు వారు చెప్పారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లుస్వరాజ్యం, వావిలాల గోపాలకృష్ణయ్య తెలంగాణా పోరాటానికి సహాయం కూడగట్టడానికి వచ్చారు. పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా వచ్చి చర్చలు జరిపారు.

1950, మే 16 న బొమ్మూరుమెట్ట దగ్గర ఎన్ కౌంటర్ లో చనిపోయారు. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసివచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పాడు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టుకున్నారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో మృత్యుంజయనగర్ కాలనీ, లైబ్రరీ ఏర్పడ్డాయి. వీరి రెండవ కుమారుడు ప్రాచీ పబ్లికేషన్స్ పి.పి.సి.జోషి.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# పెంటమాంబ వార్షికోత్సవానికి గణబాబు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** 59 వార్డ్ జింక్ గేట్ హిమాచల్ నగర్ రహదారిపై వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ పెంట మాంబ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు. విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆలయ కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సిహెచ్, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి 5 వ వార్షికోత్సవ వేడుకలు



**గోపాలపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 20 వ తేదీ నుండి 23 వరకూ గోపాలపట్నం దరి యల్లపువానిపాలెం పి జే ఏ ఆర్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ మహా గణపతి, శ్రీ దాసాంజనేయ స్వామి మరియు శ్రీ దేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వేంటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పి జే ఏ ఆర్ ట్రస్టు చైర్మన్ పెతకంశెట్టి శ్యాం సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు అనగా 20 వ తేదీ స్థిరవారం ఉదయం విశ్వక్షేణ పూజ, పుణ్యావహచనం, అఖండ పూజ, రక్షా సూత్ర ధారణ, పరిషత్, రుత్విక్ వరుణ, పంచ పాలిక పూజ, ధ్వజారోహణం, మండపారాధన, తీర్థ గోష్టి, ప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహిస్తారు. సాయంత్రం పున పూజ, అగ్ని ప్రతిష్ట, లక్ష్మీ గణపతి పూజ తీర్థ ప్రసాద వితరణ జరుగుతుంది. వేడుకల చివరి రోజైన 22 వ తేదీ సోమవారం యావన్నంది భక్తులకు అన్నసమారాధన జరుగుతుందని ఆయన తెలియ జేశారు. ఈ వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షములు పొందగోరుచున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వన్ టౌన్ ఏరియా లోగల శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతాభవన్లో వైశాఖ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా భక్తులచే భగవద్గీతలో గల శ్లోకాలను సామూహికంగా గీతా పారాయణం నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడుకి ఉపదేశించడం ద్వారా లభించినటువంటి భగవద్గీత యొక్క విశిష్టతను తెలియజేసి సర్వ జనావళి గీతాసారాంశాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత విశ్వ గ్రంథంగా విరాజిల్లుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ గీతా ప్రచార సమితి కోశాధికారి జి వి ఆర్ ప్రసాద్ , జి లక్ష్మీనరసింహ మహిళా సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూకాంబిక ఆలయానికి భారీగా భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి అమ్మవారిని దర్శించుకు నేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి మొక్కులను తీసుకున్నారు. వేసవి ఎండలను సైతం లెక్కచేయకుండా కుటుంబ సమేతంగా భక్తులు ఆలయానికి వచ్చి వంటావార్పులు చేసుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ఆవరణతోపాటు ఆలయ చుట్టుపక్కల ఉన్న తోటలలో భక్తులు వంటలు చేసుకుని ఆరగించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు, బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారీ విద్యకు పెద్దపీట

విద్యార్థులు అద్వితీయమైన ప్రతిభ చాటుతూ ఉన్నత స్థాయిలో నిలదొక్కుకోవాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇదే సదుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.సోమవారం మండలం లోలుగు గ్రామంలో గల కే జి బి వి పాఠశాలలో 1.60 కోట్ల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. నూతన భవనాలను ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం వినియోగించనున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించినప్పుడే ఉన్నతమైన సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు.కేజీబీవీ విద్యాసంస్థల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రకాల పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా చర్యలకు ఉపక్రమించిందన్నారు. పూర్తిస్థాయి బోధన సిబ్బంది నియామకాలు, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, మెనూ వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.ఈ దిశగా పాఠశాలల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కట్టుదిట్టం చేసిందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.విద్యార్థుల ప్రగతి పథంలో పయనించుటమే ఏకైక లక్ష్యం అన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం శుభపరిణామం అన్నారు.ప్రతి సర్కారీ పాఠశాలలో పాఠ్యాంశాల బోధన, విద్యార్థుల అభ్యసన సులభ తరంగా జరిగేందుకు బైజ్యూస్ వంటి ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థతో ఎం ఓ యు లు కుదుర్చుకోవడం జరిగిందన్నారు.విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చినప్పుడు అద్భుతమైన సామాజిక ప్రగతి సాధ్యపడుతుందన్నారు. ఇదే లక్ష్యంగా విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నూతన విద్య విధానం అమలకు చర్యలు చేపట్టిందన్నారు.విధ్యల వనరుల కేంద్రాలుగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిలవాలని స్పీకర్ ఆకాంక్షించారు. ఇందుకు తగ్గట్టుగా విద్యార్థులను గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు బోధన సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. జాతీయస్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా సర్కారీ విద్యాసంస్థలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయన్నారు.ప్రతి ప్రభుత్వ విద్య సంస్థలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గత మూడేళ్లుగా గణనీయంగా పెరిగాయన్నారు.రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిలదుక్కుకోవడం ఖాయమని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ జడ్పిటిసి లోలుగు కాంతారావు,పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, గాడ్ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందనకు రాని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, ఉప కలెక్టర్ జయదేవి కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ నేటి స్పందనకు హాజరు కానీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరుకాకుండా దిగువస్థాయి సిబ్బందికి పంపించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఎటువంటి సమావేశలు ఉన్న విధిగా స్పందన, జగనన్నకు చెబుతా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. హాజరుకాని అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఆర్జీలపై శాఖల వారీగా సమీక్షించిన కలెక్టర్ నిర్ణీత గడువులోగా ఆర్జీలపై స్పందించాలని, ఇప్పటివరకు పరిష్కారం కాని వాటిపై దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుతా పోర్టల్ లో అందిన 51 వినతుల్లో 37 వినతుల పరిష్కారం సంతృప్తికరంగా లేకపోవడం పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

అనంతరం మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని



తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో 180 మంది అర్జీదారులు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెంకట్రామన్, మెప్మా పి.డి కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్యం అధికారి బి.మినాక్షి, డి.ఎస్.ఓ వెంకటరమణ, డి.పి.ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల తీరుపై ధర్మాన ధ్వజం

**పోలాకి, (విశాఖ సమాచారమ్):** పోలీసులు ప్రజలకు సంరక్షకులు, సేవకులుగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పదేపదే చెబుతుంటే పోలాకి పోలీసులు మాత్రం సమస్యలు సృష్టిస్తున్నవారికి కొమ్ముకాస్తున్నారని వైస్సార్సీపీ యువనేత, బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం మధ్యాహ్నం పోలాకి పోలీస్ స్టేషన్లో ఆయన మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్టేషన్లో పోలీసుల తీరు టీడీపీ నాయకులకు అమ్ముడుపోయి వారి ప్రజా కంఠక చర్యలకు అండగా నిలిచేలా దిగజారిందన్నారు. ఎప్పటి నుంచో స్థానిక ఎస్ఐ ఇదే రీతిలో వ్యవహరిస్తున్నారని, ఇటీవల జరిగిన సంఘటనలను కొన్నిటిని ఉదహరించారు. తాజాగా వన విష్ణుపురంలో యాదవ కులస్థుల ఇళ్ల ముందు టీడీపీ నాయకులు పెద్దపెద్ద డీజేలతో గత రాత్రి ధ్వని కాలుష్యాన్ని సృష్టించి, వారి ఇళ్లల్లోకి బాణాసంచా బాంబులు విసిరి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దీనిపై ఫిర్యాదుచేస్తే పోలీసులు నామమాత్రంగా కూడా పట్టించుకోలేదని తెలిపారు. ప్రాణహాని ఉందని మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు అంపలాం, పిన్నింటిపేట గ్రామాల్లో వైఎస్సార్సీపీ కార్యకర్తలపై, వారి కుటుంబాలపై నాయకులు టీడీపీ నేతలు కక్షతో దాడులు చేసినా కేసులు నమోదు చేయకుండా దాడులు చేసినవారికే అండగా నిలిచారని ఆరోపించారు. కొత్త రేవు పంచాయితీలో దివ్యాంగురాలైన పీజీటీ భవానీని కొందరు వేధింపులకు గురిచేసి, దాడి చేస్తే ఆమె ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ కోసం రోజులు తరబడి తిరగారని, దోషులకే భరోసా ఇచ్చారని, వీరి అండతో వాళ్ళు కాలర్ ఎగరేసుకుంటూ మరింతమందిని వేధిస్తున్నారని తెలిపారు.

**తీవ్ర ఆరోపణలు :**

పోలాకి పోలీస్ స్టేషన్ పూర్తిగా అవినీతిమయం అయిపోయిందని. సిబ్బంది కొరత, టీడీపీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారడం పెరిగిన క్రైమ్ రేట్, రికార్డింగ్



డాన్సులు, లాటరీలుతో దందాలు, టీడీపీ నాయకులు వేసే ముష్టి పైసలకు అమ్ముడుపోయి మండలంలో శాంతి భద్రతలు పూర్తిగా గాలికి వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ పోలీసుల వైఫల్యాలపై మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ఉన్నతాధికారులు వచ్చి స్థానిక పోలీసుల అక్రమాలపై విచారణ జరిపేవరకూ ధర్నా కొనసాగుతుందని కృష్ణచైతన్య చెబుతుండగా, నరసన్నపేట సీఐ ధర్నా చేస్తున్న నేతలను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. స్టేషన్ కు కృష్ణ చైతన్య వచ్చారనే సమాచారంతో పోలాకి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. ఎస్ఐ పై చర్యలు తీసుకునేంతవరకు తాము వెనక్కు తగ్గేది లేదని వారంతా ముక్తకంఠంతో చెబుతున్నారు.

# రావికమతంలో హనుమాన్ శోభయాత్ర

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** హనుమాన్ జయంతి సందర్భంగా మేడివాడ గ్రామానికి చెందిన భజన బృందం గురువు నాగేశ్వరరావు, ఆ గ్రామ పెద్దలు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ శోభయాత్ర (బైక్ ర్యాలీ) చాలా విజయవంతంగా సాగింది. శ్రీ హనుమాన్ శోభాయాత్ర మండలంలో మేడివాడ గ్రామంలో ప్రారంభమయ్యి రావికమతం, పెదపాచిల, కొమిర మీదగా కవ్వగుంట గ్రామానికి చేరుకోవడం జరిగింది. ఈ శోభాయాత్రలో పాల్గొన్న సుమారు 300 మంది భక్తులకు ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి వరహాలు మజ్జిగా ఏర్పాటు చేసారు. అదేవిధంగా ఈ యాత్రలో పాల్గొన్న పలువురు చిన్నారులు కవగుంట గ్రామంలో జై హనుమాన్ పాటలతో కోలాటం చేయడం నిర్వహించారు దీంతో గ్రామంలో పలువురు భక్తులను ఆకర్షింప చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ రామాలయం, ఆంజనేయ స్వామి, మరిడిమాంబ , నూక మాంబ, మోధమాంబ, శివాలయం తదితర ఆలయాలు ప్రతి గ్రామంలోనూ ఏదో ఒక ఆలయం ఉంటుంది అన్నారు. అలాగే మన పూర్వీకులు గ్రామాలను ఏర్పాటు చేసుకునే ముందు గ్రామంలో ముందుగా రామాలయాన్ని ఏర్పాటు చేసి తరువాత అక్కడ గ్రామాన్ని ఏర్పాటు చేసుకునే వారన్నారు. అంటే ముందు రాముడు ని నెలకొల్పిన తరువాత గ్రామస్తులు గ్రామాన్ని ఏర్పాటు చేసుకునే వారన్నారు. కాబట్టి గ్రామంలో ఉన్న దేవాలయాలు ప్రతిరోజు దీప, ధూప, నైవేద్యాలతో దేవాలయాలు కళకళలాడాలన్నారు. దానికి ప్రజలందరూ కంకన బద్ధలై బాధ్యత తీసుకోవాలని తెలిపారు .రోజురోజుకు అడుగంటి పోతున్న హిందూ సాంప్రదాయ పద్ధతులను, ఆచారాలను, విధానాలను తిరిగి పునరావృతం అయ్యేవిధంగా వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు తెలిపారు హిందూ బంధువులందరూ ఆధ్యాత్మికంగా మేల్కొనకపోతే రానున్న రోజుల్లో భారీ ప్రమాదం ముంచుకొచ్చే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి నేటి నుంచే మన భావితరాలకు సాంప్రదాయ పద్ధతులను, అలవాటులను,



హిందూ తత్వాన్ని వారికి మనం అందించాలన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మేడివాడ సర్పంచ్ వజ్రపు శివ, మరిపాక సర్పంచ్ పండురు సత్తిబాబు, చినపాచల మాజీ కోఆపరేటివ్ అధ్యక్షులు కోన పరదేశి నాయుడు, మట్టవాని పాలెం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్. మేడివాడ, మరుపాక, చినపాచిల, రావికమతం, తట్టబంద,తదితర గ్రామాలకు చెందిన భజన బృందం గురువులు, అలాగే సమరసత సేవా ఫౌండేషన్ లో వివిధ స్థాయిలో ఉన్న ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. తిరుగు ప్రయాణంలో, బుడిబంద, కే బి పి అగ్రహారం, గుమాళపాడు, రావికమతం, మరుపాక, నాగనపాలెం మీదుగా మేడివాడ గ్రామం చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడం జరిగింది.

# శ్రీకాకుళంలో వేసవి విజ్ఞాన శిబిరం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 8వ రోజు తేది.15-05-2023ది. సోమవారం వేసవి విజ్ఞాన శిబిరము ఉదయం.8గంటల నుండి 12గంటల వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని టి.ఎర్రమ్మ, మరియు తెలుగు ఉపాధ్యాయులు ఎస్.ఈశ్వరరావు, ఎస్.సాయి క్రిష్ణ గారు, పాల్గొన్నారు, విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్ మరియు సంగీతం, ఉత్తమ విద్యార్థి లక్షణములు చెప్పడం జరిగినది.

ఈ సందర్భంగా లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి గారు మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరము వేసవిలో విద్యార్థులు ఎండకు బయట తిరగకుండా.. చెరువులు, కుంటల్లో స్నానాలకు దిగి ప్రమాదాలు కొనితెచ్చుకోకుండా వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనడం ద్వారా విజ్ఞానం పెరుగుతుంది. ఆసక్తి ఉన్న రంగాలపై మరింత సమాచారం సేకరించేందుకు ఉపయోగపడుతుంది. పుస్తక పఠనంపై ఆసక్తి పెరుగుతుంది. పిల్లలు గ్రంథాలయమునకు వచ్చి ఈ వేసవి విజ్ఞాన శిబిరములను వియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఈశ్వరరావు, పి.భానుమతి, గణేష్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిడిపి సంఘీభావ యాత్ర



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. ప్రారంభించిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా పరవాడ మండలం టిడిపి సంఘీభావం తెలుపుతూ సోమవారం వెన్నెలపాలెం నుంచి పరవాడ వరకు యాత్ర చేపట్టారు. ఈ సంఘీభావ యాత్రను మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. అధిక సంఖ్యలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని అతి ఉత్సాహంతో యాత్రను కొనసాగించారు.

## అనకాపల్లి వాకర్స్ క్లబ్ లో కీళ్ళ నొప్పుల నివారణపై అవగాహన కార్యక్రమం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కీళ్ల నొప్పుల కు,మోకాళ్ల నొప్పుల సమస్యల తో బాధపడుతున్న వారికి రుమటాలజిస్ట్ డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు సలహాలు సూచనలు చేశారు. ఆదివారం స్థానిక జార్జ్ క్లబ్ లో అనకాపల్లి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రుమటాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీనరసింహరావు కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులుకు ఆర్థోపెడిక్ డాక్టర్లను సంప్రదిస్తుంటారని ఈ సమస్యకు సరైన చికిత్స కోసం రుమటాలజిస్టులను సంప్రదించాలన్నారు..ఉదయపు ఎండలో నడిచినంత మాత్రాన విటమిన్ డి అందదు అన్నారు. దానికోసం ఆలివ్ ఆయిల్,కొన్ని ఆహార పదార్థాలు తీసుకోవాలి అని సలహా ఇచ్చారు. ఈ విధంగా అనేక ఆరోగ్య సమస్యలు పై అవగాహన కల్పించారు. సమావేశం అనంతరం డాక్టర్ లక్ష్మీ నరసింహన్ని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లపు సాంబ శివ, కార్యదర్శి బి రామకృష్ణ, డాక్టర్ విష్ణు మూర్తి, డాక్టర్ డి డి నాయుడు ఏ వి పి వాకర్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు చవితిన నర్సింగరావు తదితరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బుద్ధ కాశీ మాస్టారు, గౌరీపతి మాస్టారు, హనుమంతరావు, , టి. ఎస్ అప్పారావు, నల్లలదేవుళ్ళు, శరగడం నూకరాజు, ఆదినారాయణ జార్జ్ క్లబ్ మేనేజర్ రాపేటి సీతారాం వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై 16 రోజుల పాటు శిక్షణ




**విజయనగరం:** ప్రభుత్వ పథకాల అమలు, ఇతర అంశాలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించే నిమిత్తం ఈ నెల 15 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు అనగా 16 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ సుధాకర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన సాంకేతిక, సహాయక సిబ్బంది 400 మందికి విజయనగరంలోని యూత్ హాస్టల్ లో రెసిడెన్సియల్ శిక్షణ ఉంటుందని, బ్యాచ్‌కు 50 మంది చొప్పున రెండేసి రోజుల పాటు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని వివరించారు. మొదటి రోజు సోమవారం ఉమ్మడి జిల్లాలకు చెందిన సిబ్బంది, మెప్మా రిసోర్సు పర్సన్లు ఉత్సాహంగా పాల్గొన్నారని, శిక్షణ ఆశాజనకంగా సాగిందని, నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు. మిగిలిన రోజుల్లో కూడా షెడ్యూల్ ప్రకారం అందరూ విచ్చేసి శిక్షణ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

## పట్టాలు తప్పిన డబుల్ డెక్కర్ రైలు



**కుప్పం పట్టణం:** చిత్తూరు జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం బిసానత్తం రైల్వేస్టేషన్ సమీపంలో డబుల్‌డెక్కర్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఈ రైలు.. కర్ణాటక సరిహద్దులోని బిసానత్తం వద్ద పట్టాలు తప్పడంతో వెంటనే లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. పరిస్థితిని గమనించి రైలును నిలిపేయడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.

ప్రస్తుతం ఈ రైలును క్రమబద్ధీకరించేందుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. డబుల్ డెక్కర్ రైలు పట్టాలు తప్పడంతో చెన్నై-బెంగళూరు మార్గంలో పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. బృందావన్ ఎక్స్‌ప్రెస్‌ను కుప్పం స్టేషన్ సమీపంలో.. బెంగళూరు కంటోన్మెంట్ స్పెషల్ రైలును తమిళనాడులోని జోలారుపేట జంక్షన్‌లో నిలపేశారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు.

# నూరే భారత్ నెట్వర్క్ సూపర్ యాప్ 'పిపోనెట్' ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్ భారత్ నెట్వర్క్, 3ఐ ఇన్ఫోటెక్ లిమిటెడ్ మధ్య జాయింట్ వెంచర్ కన్సార్టియం ఒక ప్రముఖ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మరియు టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొవైడర్ , ఎఫ్ఐఎస్ఎస్టి(%ఖీ%ూూ%) మరియు ఎల్లో ఇంక్. ఈరోజు మొబైల్ యాప్ - పిపోనెట్ ప్రారంభించినట్లు ప్రకటించింది. రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని మినీరత్న పిఎస్యు(%ూూఖ%), భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో పబ్లిక్ వైఫైని మోనటైజ్ చేయడానికి 3ఐ ఇన్ఫోటెక్ నేతృత్వంలోని కన్సార్టియంతో భాగస్వామ్యం కలిగి ఉంది.

6109 రైల్వే స్టేషన్‌లలో రైల్‌టెల్ అందించిన వైఫై నెట్‌వర్క్‌కు ప్రతిరోజూ 23 మిలియన్ల మంది ప్రయాణికులు మరియు 1.5 మిలియన్ల కంటే ఎక్కువ మంది వినియోగదారులు లాగిన్ చేయడంతో భారతీయ రైల్వేలు ఆసియాలో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ . పిపోనెట్ యాప్ (రైల్‌టెల్ ద్వారా ఆధారితం) వినియోగదారులకు ఇ-టికెటింగ్, ప్రయాణం మరియు బస రిజర్వేషన్‌లు, పోర్టర్ బుకింగ్, సంగీతం, ఇన్ఫోటైన్‌మెంట్, ఎడ్యుటైన్‌మెంట్, ఓటిటి ఛానెల్‌లు మరియు వివిధ హెల్ప్‌లైన్ సేవల వంటి సమగ్ర సేవలతో సహాయం చేస్తుంది. పిపోనెట్ భారతదేశం యొక్క కళాకారులు తమ వస్తువులను భారతదేశం అంతటా విక్రయించడానికి ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ను కూడా అందిస్తుంది. నర్ భారత్ నెట్వర్క్ తన డిజిటల్ మార్కెటింగ్ ప్రయత్నాల ద్వారా లాగిన్‌ల సంఖ్యను ఈ రోజు 1.5 మిలియన్ల నుండి 11 మిలియన్లకు పెంచడంతో, భారత్ నుండి అమ్మకందారులకు వాణిజ్య అవకాశాలు అనేక రెట్లు పెరుగుతాయి, వారి ఆర్థిక ప్రొఫైల్‌ను మారుస్తుంది.

దేశం యొక్క జనాభాతో కనెక్ట్ కావడానికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెద్ద, మధ్యస్థ మరియు చిన్న ప్రకటనదారులను కనెక్ట్ చేయడం యొక్క ఆవశ్యకత మరియు ప్రయోజనాలను ఈ చొరవ చూపుతుంది. ఆన్‌బోర్డింగ్ పిపోనెట్ గ్రామీణ, సెమీ-అర్బన్ మరియు అర్బన్ నగరాల్లోని భారతదేశంలోని టైర్ 1,2,3%ు%4 పట్టణాల ప్రజలతో లోతుగా కనెక్ట్ అవ్వడానికి ప్రకటనకర్తలను అనుమతిస్తుంది. ప్రకటనకర్తలు వారి ప్రకటనల కోసం డిస్‌ప్లే బ్యానర్ ప్రకటనలు, వీడియో బ్యానర్ ప్రకటనలు, మధ్యంతర ప్రకటనలు మరియు బహుళ కొలతలు మరియు ఫార్మాట్‌లలో రంగులరాట్నం ప్రకటనలతో సహా అనేక ఎంపికలను పొందుతారు.

# ఈ నెలాఖరులోగా నాడు నేడు పనులు పూర్తి కావాలి



**విజయనగరం:** మనబడి నాడు-నేడు 2వ దశ పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సివిల్ వర్క్స్ అన్నీ ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని, పాఠశాలలు ప్రారంభం అయ్యాక విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని సూచించారు. తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల ప్రత్యేకాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాడు నేడు పనులు, 10 వ తరగతి ఫెయిల్ అయిన వారికి రెమేడియల్ తరగతుల నిర్వహణ, గడప గడపకు పనులు, జగనన్నకు చెపుదాం, ప్రయారిటీ భావనల నిర్మాణాలు తదితర అంశాల పై మండల వారీగా సమీక్షించారు. నాడు నేడు క్రింద చేపడుతున్న 10 కంపోనంట్స్ అన్ని పాఠశాలలలో పూర్తి కావాలన్నారు. అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. మనీ, మెటీరియల్ ఉన్నాయని, పనులు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.

10 వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు కోచింగ్ కేంద్రాలకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఫెయిల్ అయిన వారి వివరాలను వాలంటీర్లకు ఇచ్చి వారి ద్వారా తల్లి దండ్రులకు కోచింగ్ గురించి వివరించి ఒప్పించాలన్నారు. 10 వ తరగతి అన్నిటికి బేసిక్ అర్హత కావునా కనీసం 10 పాస్ అయ్యేలా చూడాలని అన్నారు. ఎం.ఈ.ఓ , ఎం.పి.డి.ఓ , ప్రత్యేకా ధికారులు దీనిని పర్యవేక్షించాలని, మరో 15 రోజుల్లో కోచింగ్ పూర్తి అవుతున్నందున వెంటనే స్పందించాలని తెలిపారు.

ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న ప్రయారిటీ భావనల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలనీ అన్నారు. ఇప్పటికే పూర్తైన వాటిని వెంటనే హ్యాండ్ ఓవర్ చేయాలనీ, ప్రారంభం కాలేదని చూడవద్దని, తక్షణమే ఆయా కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మార్చాలని సూచించారు. గడప గడపకు కార్యక్రమం క్రింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చెయ్యాలని, అదే విధంగా వాటి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.

జగనన్నకు చెపుదాంకు వచ్చిన దరఖాస్తులను ఏ రోజు కారోజే చూడాలని, దరఖాస్తుదారు సంతృప్తి చెందే సమాధానం ఇవ్వాలని అన్నారు. సంతృప్తి చెందని వారిని వ్యక్తిగతంగా కలసి సాధ్యా సాధ్యాలను వివరించాలని అన్నారు. ప్రతి వినతిని సవివరంగా చూడాలని, పెండింగ్ ఉంటె సహించేది లేదని స్పష్టం చేసారు. గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కువగా రెవిన్యూ కు చెందినవే పెండింగ్ ఉంటున్నాయని, అర్.డి.ఓ లు దీని పై దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ వి.సి లో జే.సి. మయూర్ అశోక్, డి.అర్.ఓ గణపతి రావు, ఉప కలెక్టర్లు వెంకటేశ్వర రావు, పద్మలత, దొర , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "స్పందన"కు 83 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 11, మూడవ జోన్ కు 10, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 5, ఆరవ జోనుకు 13, ఎనిమిదవ జోన్ కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 34 ఫిర్యాదులు, మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 7, రెవెన్యూ నకు 7, ప్రజారోగ్యానికి 14, టౌన్ ప్లానింగ్ కు 27, ఇంజినీరింగ్ కు 16, హార్టికల్చర్ కు 3, యుసిడికి 9 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ %ు% ఎ.ఓ మల్లికాంబ, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, సెక్రటరీ పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎస్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిసిపిలు, ఏసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ చర్చలు విజయవంతం

**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర వాణిజ్యం & పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్, 'యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్' ప్రతినిధుల మధ్య సాగిన చర్చలు ముగిశాయి.

"భారతదేశం-'యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్' (ఈఎఫ్‌టీఏ) దేశాల (ఐస్‌లాండ్, లీచ్‌టెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్) మధ్య కొత్త వాణిజ్య & ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ) కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి ఉంది. ఈరోజు బ్రస్సెల్స్‌లో జరిగిన సమావేశంలో శ్రీ పీయూష్ గోయల్, భారత వాణిజ్యం %ు% పరిశ్రమల శాఖ మంత్రిబీ గై పార్మెలిన్, స్విస్ ఫెడరల్ కౌన్సిలర్, ఫెడరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్‌బీ ఐనార్ గున్నార్సన్, ఐస్‌లాండ్ రాయబారి కర్ట్ జాగెర్, లిచ్టెన్‌స్టెయిన్ రాయబారిబీ ఎరిక్ ఆండ్రియాస్ అండర్లాండ్, నార్వే వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలో స్పెషల్ డైరెక్టర్ పాల్గొన్నారు. సమగ్ర టీఈపీఏ కోసం విధానాలపై చర్చించారు. గత వారం ఆన్‌లైన్‌లో జరిగిన నిపుణుల సమావేశానికి కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది.

భారతదేశం-ఈఎఫ్‌టీఏ మధ్య టీఈపీఏపై చర్చలను ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని ఈ సమావేశం అధిగమించింది. న్యాయమైన, సమానమైన, సమతుల్య ఒప్పందాన్ని సాధించడానికి పరస్పర విశ్వాసం, గౌరవం ప్రాతిపదికన చర్చలు సాగించాల్సిన విషయాన్ని అన్ని పక్షాలు స్పష్టం చేశాయి. నిజానికి, ఈఎఫ్‌టీఏ-భారతదేశం మధ్య కుదిరే టీఈపీఏ ద్వారా గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. సమగ్ర %ు% స్థితిస్థాపక సరఫరా గొలుసులు, రెండు వైపులా వాణిజ్యం, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ఆర్థిక వృద్ధికి దోహదపడేలా అటు వ్యాపారాలు, ఇటు వ్యక్తులకు కొత్త అవకాశాలు సృష్టిస్తాయి.

ప్రయత్నాలను వేగవంతం చేయడానికి, టీఈపీఏకి సంబంధించిన క్లిష్టమైన సమస్యలపై ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చేలా రాబోయే నెలల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించి, ఇదే వేగంతో చర్చలు కొనసాగించడానికి ఇరు వర్గాలు అంగీకరించాయి".

## స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలలో వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

మండల ప్రత్యేక అధికారులు ఫిర్యాదులు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమానికి వచ్చే సమయంలో పూర్తి వివరాలతో రావాలన్నారు. గృహ నిర్మాణం, నాడు నేడు, ఇంజనీరింగ్ పనులు, అంగన్వాడి సెంటర్లు, హెల్త్ క్లినిక్ లు, వ్యర్థాల నిర్వహణ మొదలైన వాటికి ప్రాధాన్యతనిచ్చి వెంటనే పనులు జరిగేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డీఆర్వో పి.వెంకటరమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అక్షయ పాత్ర ఫౌండేషన్, కాకినాడకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ స్వామి గార్ల సంయుక్త తోడ్పాటుతో అర్జీదారులు మరియు వారి సహాయకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ , అడిషనల్ ఎస్పీ పరిపాలన శ్రీ పి.శ్రీనివాస్, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ శ్రీ CH రామ కోటేశ్వరరావు.

## పర్యావరణ పరిరక్షణ కోసం లైఫ్ కార్యక్రమం

### 17న నగరంలో సైకిల్ ర్యాలీ

**విజయనగరం:** పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ పరిరక్షణ ఉద్యమం - లైఫ్ పర్యావరణం కోసం జీవనశైలి లో భాగంగా మే 17వ తేదీన నగరంలో ఒక సైకిల్ ర్యాలీ చేపట్టనున్నట్టు కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ బి.సుదర్శనం తెలిపారు. ప్రకృతితో మమేకమయ్యే జీవనశైలిని ఏర్పరచుకునే దిశగా ప్రజలను సమాయత్తం చేయడమే ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా వంద కోట్ల మంది భారతీయులను ఈ కార్యక్రమం కోసం సమీకరించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇంధన పొదుపు, జలసంరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, సుస్థిర ఆహార విధానాలు పాటించడం, వ్యర్థాలను తగ్గించడం, ఆరోగ్యకర జీవన విధానాలను అవలంబించడం, ఇ-వ్యర్థాల తగ్గింపు వంటి ఏడు అంశాలపై దృష్టి సారించి అవగాహన కలిగించనున్నట్టు పేర్కొన్నారు. వ్యక్తుల జీవనశైలిలో మార్పు తేవడం ద్వారా వాతావరణ మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

నగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి ఉదయం 6.30 గంటలకు ర్యాలీ ప్రారంభమై గంటస్థంభం, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, మయూరి జంక్షన్ మీదుగా రైల్వేస్టేషన్‌కు 7.30 గంటలకు చేరుతుందన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## ఆటో బోల్తా : ఒకరి మృతి

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో జెడ్ కొత్తపట్నం గ్రామం లో ఆదివారం సాయంత్రం 4గంటల ప్రాంతం లో ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటన జరిగింది. వివరాలు లోకి వెళితే కొత్తకోట నుండి రొచ్చు పనుకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో ఆదివారం సాయంత్రం జెడ్ కొత్తపట్నం వద్ద బోల్తా పడింది.ఈ ప్రమాదం లో రొచ్చు పనుకు గ్రామం కీ చెందిన పాటుకూరు కర్రన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఉల్లి సింహాచలం, సోమల దేముడమ్మ, కట్ట రాజులమ్మ, తూర్రే లక్షమయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మరి కొందరికి స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

# కౌగుంట గ్రామంలో భూ హక్కు- భూ రక్ష సర్వే



రావికమతం, (విశాఖ సమాచారమ్): భుహక్కు భూరక్ష పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని సర్పంచు దాసరి సూర్యకుమారి వరహాలు అన్నారు. మండలంలో కవగుంట పంచాయతీ శివారు బుడ్డి బంద గ్రామ కమ్యూనిటీ హాలు వద్ద సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు మండల రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న భుహక్కు భూరక్ష సర్వే కార్యక్రమం బుడ్డి బంద రెవెన్యూ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. ఈ రెవెన్యూ పరిధిలోగల రైతుల పేర్లు, భూమి తాలూకా విస్తీర్ణాలు ,రైతులందరికీ గ్రామ సభలో చదివి వినిపించడం జరిగింది. గతంలో రైతులకు ఆన్లైన్ లేకుండా నేషనల్ ఖాతాలో ఉండటం, అలాగే సాగులో ఉంటూ భూమి తాలూకా హక్కు పొందలేకపోవడం , భూమి యొక్క సర్వే నెంబర్లు తప్పు తడకలుగా ఉండడం ,ఇటువంటివన్నీ ఈ సర్వే ప్రక్రియ ద్వారా సరిచేసి రైతులందరికి ఆన్లైన్, పాస్ పుస్తకాలును అందజేయడం జరుగుతుందన్నారు .అదేవిధంగా రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమి, గ్రామ కంఠం , చెరువులు, పీడబ్ల్యు కాలువలు మొదలగు వాటి అన్నింటికీ హద్దులు నిర్ణయించి వాటికి సర్వే రాళ్లను వేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ అంతా డ్రోన్ సహాయంతో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు 100 ఏళ్ల క్రితం జరిగిన ఈ భూ సర్వే మరలా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, సర్వే ప్రకారం సర్వే రాళ్లను బిగింపు చేసి రైతులకు పూర్తి హక్కు ఆధార పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు . ఎక్కడ అవినీతికి, అక్రమాలకు, తావు లేకుండా ప్రభుత్వ అధికారులు సైతం ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడకుండా ఉచితంగా సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. అతి తక్కువ సమయంలో అంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమనీ అన్నారు. బుడ్డి బంద రెవెన్యూ మొత్తం 428.27 ఎకరాలు విస్తీర్ణం కాగా, ప్రభుత్వ భూమి పోను మిగిలిన జారాయితీ, డి ఫామ్ భూములను సాగు చేసుకుంటున్నా సుమారు 217 మంది రైతులకు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. మండల సర్వేయర్ %=%. సత్యనారాయణ మాట్లాడుతూ బుడ్డి బంద రెవిన్యూ పరిధిలో తగాదాలు, వివాదాలు, కోర్టు కేసులలో ఉన్న భూమి, మినహా మిగిలిన భూమి లో ఉన్న రైతులందరికీ ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పాసుపుస్తకాలు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే ప్రక్రియలో ఏవైనా లోటు పాటలు,సవరణలు ఉన్నయెడల తమ దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా సత్వరమే పరిష్కరించగలమని తెలిపారు. ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో mri సతీష్, విఆర్ఓ సత్తిబాబు, ఉప సర్పంచ్ కే .భవాని, గృహ సారథి రొబ్బ వీరభద్రరాజు, రైతులు జి శంకర్రావు ,ఎస్ గంగరాజు ,ఏ పడాల దొర, జీ .వరహాలు దొర పలువురు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ప్రేమజంట ఆత్మహత్య

హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. స్నేహితుడి గదిలో శ్యామ్ (24), జ్యోతి (22) బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలోని గొల్లవానితిప్పకు చెందిన శ్యామ్, అదే గ్రామానికి చెందిన జ్యోతి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు.

జ్యోతి గత 20 రోజులుగా కేపీహెచ్‌బీలోని ఓ ప్రైవేటు వసతిగృహంలో ఉంటోంది. శ్యామ్ ఇటీవల అదే ప్రాంతంలోని తన స్నేహితుడు కృష్ణ వద్దకు వచ్చాడు. కృష్ణ ఊరికి వెళ్లడంతో శ్యామ్ గది తాళాలు అడిగి తీసుకున్నాడు. మూడు రోజుల క్రితం కృష్ణ రూమ్‌కు శ్యామ్, జ్యోతి వచ్చారు. సోమవారం ఉదయం నుంచి దుర్వాసన రావడంతో అనుమానంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి పరిశీలించగా శ్యామ్ ఉరివేసుకుని.. యువతి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. యువతికి గతంలోనే వివాహం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతికూల వార్తలపై విచారణాధికారిగా ఎఫ్ఎస్ఓ నూకరాజు

విజయనగరం: వివిధ దిన పత్రికల్లో వస్తున్న ప్రతికూల వార్తలపట్ల జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ స్పందించారు. ఇలాంటి వార్తల నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు, విచారణాధికారిగా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ నూకరాజును నియమించారు. ఇకనుంచీ వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అధికారులపై వచ్చే ముఖ్యమైన ప్రతికూల వార్తలు, కథనాలు, ఆరోపణలపై ఆయన సంభందిత శాఖలను విచారించి, జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తారు.

# గుట్టుగా.. గుత్తగా.. మద్యం గొలుసు దందా



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ప్రాంతంలో మద్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసి కొందరు నల్లబజారులో అధిక ధరకు విక్రయిస్తున్నారు. గుట్టుగా సాగుతున్న ఈ దందాతో చాలా మంది జేబులు నింపుకొంటున్నారు.

నర్సీపట్నం, కోటవురట్ల, మాకవరపాలెం, రోలుగుంట మండలాల్లో 19 ప్రభుత్వ మద్యం దుకాణాలున్నాయి. వీటిలో ఏప్రిల్ నెలలోనే రూ.13.97 కోట్ల విలువైన మద్యం, మే మొదటి వారంలో రూ.3.24 కోట్ల విలువైన మద్యం అమ్మకం జరిగింది. అమ్ముడుపోయిందంతా ప్రభుత్వ దుకాణాల నుంచే అయినా కొంత సరకు గుట్టుగా నిర్వహించే గొలుసు దుకాణాలకు, మరికొంత వీధుల్లో విక్రయించే వ్యక్తులకు చేరింది.

మూడు రోజుల కిందట ఓ వ్యక్తి నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

ప్రభుత్వ దుకాణాల్లో పనిచేసే కొందరు సీసాకు పది రూపాయలు అదనంగా తీసుకుంటూ అనధికార విక్రేతలకు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దుకాణం వద్ద రద్దీ లేని సమయంలో ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయి. వీటిని తీసుకువెళ్లే వారు సీసాకు రూ.20 నుంచి రూ.40 వరకు అదనంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

గతంలో ఓ దుకాణంలో పనిచేసే వ్యక్తి పరిమితికి మించి మద్యం సీసాలు విక్రయిస్తూ ఎక్సైజ్ సిబ్బందికి దొరికాడు. ఇటీవల ఓ దుకాణంలో కాపలాదారుగా పనిచేసే వ్యక్తి బయట మద్యం సీసాలు అమ్ముతూ పట్టణ పోలీసులకు దొరికిపోయాడు. తరచూ దాడులు చేసి అనధికారికంగా విక్రయించే వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా.. దందాకు అడ్డుకట్ట పడటం లేదు.

పెదబొడ్డేపల్లి - జోగునాథునిపాలెం మార్గంలో ఉన్న ఓ ప్రభుత్వ మద్యం దుకాణం పక్కనే మందుబాబులు బహిరంగంగానే తాగుతుంటారు. నర్సీపట్నం ప్రధాన రహదారిలో రెండు మద్యం దుకాణాలున్నాయి. సాయంత్రం వేళ వీటి వద్ద రద్దీ అధికంగా ఉంటోంది. మద్యం కోసం వచ్చేవారు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డు మీద నిలిపి దుకాణం వద్దకు వస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. చాలా దుకాణాల వద్ద ఇలాంటి పరిస్థితి నిత్యకృత్యమవుతోంది.

చీకటిపడితే నర్సీపట్నం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మైదానం, జోగునాథునిపాలెం సమీపంలోని ఖాళీ స్థలాలు, కల్వర్టుల వద్ద మందుబాబులు బహిరంగంగానే తాగుతుంటారు. తాగిన తర్వాత సీసాలను పగులగొట్టి వెళ్లిపోతుంటారు. బాలికల జూనియర్ కళాశాల మైదానంలో సీసాలను, గాజుపెంకుల ఏరివేత అధ్యాపకులకు తప్పడం లేదు. మందుబాబులపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధ్యాపకులు పోలీసులకు విన్నవించినా.. ఫలితం లేదు.

మద్యం తాగి వాహనాలను వేగంగా నడుపుతూ అనేకమంది ప్రమాదాలకు కారణమవుతున్నారు. సమస్యను పట్టణ ఎస్సై గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లగా.. అనధికారికంగా మద్యం విక్రయించే వారిపై ప్రతినెలా రెండు, మూడు కేసులు నమోదు చేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపైనా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# సెంటు భూమి ప్లాట్లకు కోట్లు వెచ్చిస్తున్న వీఎంఆర్‌డీఏ



విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని జగనన్న కాలనీల్లో లేఅవుట్లను అభివృద్ధి చేస్తోంది. పది మండలాల్లో ఒక సెంటు ప్లాట్లను వేస్తున్నారు. ఆయా ప్రాంతాలను చదును చేయడం మొదలుకొని కాలువలు, రోడ్లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ పనులన్నీ వీఎంఆర్‌డీఏ నిధులతోనే చేపడుతున్నారు. వీటిల్లో తాజాగా నమూనా లేఅవుట్ల నిర్మాణానికి ప్రణాళిక చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో మండలం నుంచి ఒక్కో లేఅవుట్‌ను ఎంపిక చేశారు. ఇప్పటికే అభివృద్ధి పనులు వీఎంఆర్‌డీఏకు తలకుమించిన భారం అవ్వగా నమూనా వాటితో మరింత భారం కానుంది.

**ఒక్కో లేఅవుట్‌కు కోట్లలోనే..**

నమూనా లేఅవుట్లలో ఎకరాకు రూ.50 లక్షల వరకు ఖర్చు అవ్వనుండగా కొన్ని లేఅవుట్లలో ఇందుకు భారీగా వెచ్చించాల్సి వస్తుంది. తక్కువ ఎకరాలు ఉన్నచోట కనీసం రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అవుతుంది. అదే పెద్ద లేఅవుట్‌కి రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు వెచ్చించాల్సి వస్తుంది. ఇలా చూసుకుంటే వీటికి రూ.250 కోట్ల వరకు పెట్టాల్సి ఉంది.

ఒక సెంటు ప్లాట్లతో రెండు జిల్లాల్లో కలిపి 72 లేఅవుట్లను అభివృద్ధి చేశారు. దాదాపుగా అన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. చాలాచోట్ల అవన్నీ పునాదుల దశలోనే ఉన్నాయి. రోడ్లు, కాలువలకు టెండర్లు పిలుస్తున్నారు. నీటి వసతి కోసం 188 చోట్ల మోటార్లు, 200 విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. ఇవన్నీ వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే సాగుతున్నాయి. ఇప్పుడు కొత్తగా మోడల్ లేఅవుట్లకు ప్రణాళిక చేశారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో దీనిపై కసరత్తు మొదలైంది. ఎంపిక చేసిన లేఅవుట్లలో అన్ని వసతులను కల్పించాలి. అంగన్‌వాడీ కేంద్రం, సచివాలయం, గ్రంథాలయం, ఉద్యానవనం, పూర్తిస్థాయిలో ఇతర మౌలిక వసతులు కల్పించాలి. ఇందుకోసం ఎకరాకు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందనేది అంచనా. ప్రస్తుతం మండలానికి ఒకటి చొప్పున చేయాలని చూస్తున్నారు. వీటిని త్వరితగతిన అందుబాటు లోకి తీసుకురావాలని చూస్తున్నారు. ఈ పనులకు సంబంధించిన అంచనాలు పూర్తవ్వగా త్వరలోనే వీటికి టెండర్లు పిలవనున్నారు.

నీ ఇప్పటికే భూసమీకరణ, స్థలాల చదును పనులు, లేఅవుట్ల కోసం రూ.150 కోట్లు వీఎంఆర్‌డీఏ ఖర్చు చేసింది. 42 మంది రైతులకు పరిహారంగా ఇచ్చే లేఅవుట్ల అభివృద్ధికి మరో వంద కోట్ల వరకు అవుతోంది. ఇపుడు నమూనా లేఅవుట్ల ఖర్చు గుదిబండగా మారనుంది. వీఎంఆర్‌డీఏ పరిధి నుంచి వచ్చే రెవెన్యూ కేవలం ఒక సెంటు ప్లాట్ల కోసమే ఖర్చు చేస్తున్నందున మిగిలిన మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణపై ఆ ప్రభావం స్పష్టంగా పడనుంది.

**ముందుకొస్తారా?**

అనకాపల్లిలోని కుంచంగిలో సీసీ కాలువల నిర్మాణం కోసం రూ.4.6 కోట్ల పనులకు అయిదోసారి టెండరు పిలిచినా ప్రయోజనంలేదు. సంపతిపురంలో రూ.2.89 కోట్ల సీసీ కాలువలకు అయిదోసారి టెండరు పిలిచినా స్పందన లేదు. ఇదే చోట కల్వర్టులు నిర్మించడానికి ఏడోసారి పిలిచినా ఎవరూ రాలేదు. కోడూరులోనూ ఇదే పరిస్థితి.

ప్రస్తుతం రైతులకు పరిహారంగా ఇచ్చే లేఅవుట్లలో సీసీ కాలువలు, ఇతర పనులకు వీఎంఆర్‌డీఏ టెండర్లు పిలుస్తుండగా పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదు. కొన్ని చోట్ల ఏడుసార్లు పిలిచినా ఎవరూ పాల్గొనలేదంటే ఎంత విముఖత చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కొన్ని చోట్ల చేయడానికి వీలుగా లేకపోవడం, నిధులు సకాలంలో అందుతాయో, లేదోనన్న చింతతో వెనకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నమూనా లేఅవుట్ల టెండర్లకు ఎంతవరకు ఆసక్తి చూపుతారనేది ప్రశ్నార్థకంగా ఉంది.


పెదగంట్యాడ నడుపూరు గ్రామంలోని లేఅవుట్‌లో సిమెంటు కాలువలు, రోడ్లకు అడ్డంగా వేసే కాలువ పనులకు అయిదోసారి టెండరు పిలిచారు. పరవాడ మండలం పెదముషిడివాడలో ఒక సెంటు స్థలాల అభివృద్ధిలో క్వారీ మట్టితో రోడ్డు నిర్మాణం, కల్వర్టుల కోసం అయిదోసారి పిలవాల్సి వచ్చింది. సబ్బవరం మండలం గొల్లలపాలెంలో సిమెంటు కాలువలు, గెడ్డల మీద వేసే కల్వర్టుల నిర్మాణానికి మూడుసార్లు టెండర్లు పిలిచినా ఎవరూ వేయలేదు.

గుత్తేదారుకు ఏదైనా నిర్మాణ పని అప్పగిస్తే దానికి అవసరమైన అన్నింటినీ సంబంధిత వ్యక్తే సమకూర్చుకోవాలి. లే అవుట్లలో గృహ నిర్మాణాలు చేపడుతున్న గుత్తేదారులకు మాత్రం వీఎంఆర్‌డీఏ భారీగా లబ్ధి చేకూరుస్తోంది. నిర్మాణ స్థలాల్లో అవసరమైన నీరు, విద్యుత్తు సౌకర్యం వీఎంఆర్‌డీఏ నిధులతోనే ఇప్పటివరకు కల్పిస్తున్నారు. దీంతో ఎకరాకు రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు గుత్తేదారులు మిగిల్చుకునేలా వ్యవహారం సాగుతోంది. మొత్తం లేఅవుట్‌కు చూస్తే భారీగా మిగులుతుందనేది అంచనా. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఇందులో గృహ నిర్మాణశాఖ అధికారుల పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారు వీటిని ఖర్చుగా చూపించి బిల్లులు చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.





FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)







క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for
Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar,
Only for out rate or Half Development half Out rate.
3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone,
Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers




WANTED
DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.